ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

57412
57413

జూన్ 13, 2010

Entered

సెల్ పాట్లు... ఫీట్లు...

హ్యాపీబర్త్‌డే

(2010 జూన్ 13 నుంచి
2010 జూన్ 19 వరకు)

ఎ. మనశ్వి
1సం॥, జూన్-2009
జయలక్ష్మి-శ్యామ్‌సుందర్
జగ్గయ్యపేట-కృష్ణా

ఎ. సాయిగుణశ్యామ్
జూన్-13
హైమావతి-సుబ్రహ్మణ్యం
కృష్ణలంక-విజయవాడ

ఎ. లోకేష్ సాయికుమార్
8సం॥, జూన్-2002
సరస్వతి-రామకృష్ణ
విశాఖపట్నం

ఎం. నవీన్‌కుమార్
3సం॥, జూన్-16
సైదమ్మ-మోహన్
ఎద్దులూరు-నల్లగొండ

ఎ. శ్రావణి
8సం॥, జూన్-2002
సూర్యకళ-లక్ష్మణరావు
విశాఖపట్నం

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

తిరుపతి లడ్డు



హా..హ్హా..హ్హా.. వివాహ భోజనంబు
వింతైన వంటకంబు
వియ్యాలవారి విందు
ఒహ్హొహ్హొ నాకె ముందు
ఔరౌర గారెలెల్ల
అయ్యారె బూరెలల్ల
ఒహ్హొహ్హొ అరిసెలల్ల
భళారె లడ్డులందు
భలె జిలేబి ముందు...

అంటూ 'మాయాబజార్' చిత్రంలో ఎస్వీ రంగారావు పాట పాడుతుంటే మనందరి నోరు ఊరిపోతుంది. ఆ పిండి వంటల్లో ఆంధ్రులకు అన్నీ ప్రీతిపాత్రమైనవే. అయితే అన్నిట్లోను లడ్డుది అగ్రస్థానం. పూర్వం ప్రతి శుభకార్యంలోనూ లడ్డు వుండితీరాల్సిందే. దీనికి వచ్చిన గుర్తింపు, మన్నన, ప్రాశస్త్యం మరోదానికి రాలా. భారత ఉపఖండంలోనే లడ్డుకున్న అభిమానులు అసంఖ్యాకం.

లడ్డూల్లో కూడా చాలా రకాలున్నాయి. ఆ జాబితా మొదలెడితే రేపొద్దుటికి పూర్తవుతుందేమో! అయితే ఈ లడ్డూలన్నీ ఒక ఎత్తు. తిరుపతి లడ్డు ఒక్కటే ఒక ఎత్తు. ఆ పేరు గుర్తొస్తే చాలు నోట్లో లాలాజలం ఊరిపోతుంది. నాస్తికులు సైతం తిరుపతి లడ్డనగానే చెయ్యి చాపుతారు పెట్టమని. లొట్టలేసుకుంటూ తింటారు. ప్రపంచంలో వెంకన్న లడ్డుకి వున్నంత డిమాండ్ మరే లడ్డుకీ లేదని చెప్పొచ్చేమో! తిరుపతి లడ్డుకి అంత క్రేజ్ ఎందుకో మరి? భక్తి + రుచి + శుచి వల్లా! ఏమో!!

ఆ లడ్డు నోట్లో వున్నంత సేపూ... దాని రుచి గురించి తప్ప...అది ఏ కులం వారు చేశారని ఎప్పుడైనా ఆలోచిస్తామా? కానే కాదు. ఒక వేళ ఎవరైనా అలా ప్రశ్నిస్తే...గాలికి కులమేది అన్నట్టు లడ్డుకి కులమేంటి? వెర్రి కాకపోతే అనుకుంటాం. కానీ...వెంకన్న సన్నిధిలోనే ఈ ప్రశ్న, సమస్య ఉత్పన్నమైతే!

"మెండైన బ్రాహ్మణుని మెట్టు భూమి ఒక్కటే
ఛండాలుడుండేటి సరిభూమి ఒక్కటే" అంటూ అన్నమయ్య కీర్తనను నిత్యం స్తుతించే తిరుమల తిరుపతి దేవస్థానమే దళితులను దూరంగా పెట్టాలని చూసింది. వీరు వెంకన్న ప్రసాదంగా తయారైన లడ్డూలను ఒక చోటి నుంచి మరో చోటికి మోస్తున్నారు. అలాంటి వారి ఉద్యోగాలను ఊడబీకి ఇంటికి పంపే ప్రయత్నం చేసింది. అయినా లడ్డూల రుచి ఏమేం పదార్థాలతో ఎంత నైపుణ్యంతో పాళ్లు కలిపారన్నదాన్ని బట్టి వస్తుందిగానీ... ఏకులస్థులు చేశారు? ఏ కులస్థులు మోశారు? అన్నదాన్నిబట్టి కాదుకదా. ఇప్పటిదాకా దళితులు మోసుకొచ్చిన లడ్డూలను అందరూ ఇష్టంగానే తిన్నారుగదా. అయినా లడ్డూలు మోసే పని నుంచి దళితులను తొలగించాలని చూసింది తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీవారికి లేని అభ్యంతరం అయ్యవార్లకు ఎందుకో!

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
తెలుసుకుందామా	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కొత్తపుస్తకాలు	...	17
క్రైమ్‌కథ	...	20
మనసా తెలుసా	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

వివేచన పెంచిన 'వివాహ' చరిత్ర

సీరియల్ ... 8

వియత్నాం గెరిల్లా

కథ ... 18

బూమ్



జేజేలు

విశ్వకవి రవీంద్రుని 150వ జయంతి సందర్భంగా ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ సంచికను పూర్తిగా ఆ మహనీయునికి అంకిత భావనలతో సమర్పించినందుకు ప్రజాశక్తి పత్రికకు జేజేలు.

ఎం. పెరమాళ్లు, విజయవాడ.

టాగూర్ సంచిక బావుంది

మే నెల ఆఖరి ఆదివారం నాటి స్నేహ సంచికను రవీంద్రనాథ్ టాగూర్ 150 వ జయంతి సందర్భంగా రవీంద్రుని స్వేచ్ఛాప్రియత్వం, సౌందర్యారాధనా దృష్టి, దేశభక్తి భావన... అనేక రచనలు, వ్యాసాలు మొదలైన వాటికి తోడు రవీంద్రనాథ్ టాగూర్ రాసిన 'కాబూలీవాలా' కథను అందించడం బావుంది. బాలల కథగా 'కొత్తా పాతా' ద్వారా రవీంద్రుని కథనే ప్రచురించడం అభినందనీయం. సంచిక చదివి భద్రపరుచుకునే విధంగా అందించిన స్నేహకు ధన్యవాదాలు.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం.

అమూల్య కానుక

మే 30 ఆదివారం సంచికలో విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 150 వ జయంతి ప్రత్యేక సంచిక అలరించింది. భారతీయుల పుణ్యం ఇట్టి కారణజన్ముడు జన్మించి తనకు ప్రకృతి అందించిన భావవీచికలు గీతాంజలిగా రూపొంది విశ్వవిఖ్యాతమైనవి. నాటికీ, నేటికీ, ఏనాటికీ వీరి జాతీయగీతం జనగణమన భారతీయుల భాగ్యమే. ఇటువంటి విశ్వకవి జీవిత విశేషాలు రచనల విశిష్టత భావితరాలకు అమూల్య కానుక. స్నేహకు ధన్యవాదాలు.

ఆచార్య నూతి నారాయణరావు, గడ్డిఅన్నారం.

నేటికీ నూతనమే

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ గురించి ప్రత్యేక సంచిక విడుదల చేసినందుకు అభినందనలు. బహుముఖ ప్రజ్ఞాశాలి టాగూర్ నవలలు, కథలు, కవితలు. నాటకాలు, పాటలు పూర్తిగా తెలుగు ప్రజల దగ్గరకు చేరలేదు. 1913లో సాహిత్యానికి నోబెల్ బహుమతి అందుకున్న టాగూర్ రచనలు ఈ నాటికి నూతనంగా కనిపిస్తాయి. టాగూర్ మానవతా వాది, సామాజిక భావశిల్పి. టాగూర్ రచనపై విమర్శలు లేకపోలేదు. శ్రీశ్రీ చివరి వరకు టాగూర్‌పై విమర్శలు సంధిస్తుండేవారు. ఏమైనప్పటికీ ఆయన విశ్వకవి.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

'గోరా'ను చక్కగా వివరించారు

మే ఆఖరి ఆదివారం రవీంద్రనాథ్ టాగూర్ గురించి ప్రత్యేక సంచిక వేసినందుకు అభినందనలు. ఈ సంచికలో విశ్వకవి విశిష్ట సృష్టి 'గోరా' బాగా నచ్చింది. వినయకుమార్ గారు గోరా నవలను చక్కగా విశదీకరించారు. ఈ శీర్షిక చదువుతుంటే అందులోని సన్నివేశాలన్నీ కళ్లముందు జరిగినట్టుగా అనిపిస్తుంది. ఇదే సంచికలో 'కవి హృదయాంజలి గీతాంజలి' చాలా బాగుంది. రవీంద్రుని కవితా సంపుటైన గీతాంజలి గురించి వినడమే కానీ ఎప్పుడూ చదివింది లేదు. ఈ సంచిక ద్వారా గీతాంజలిలోని కొన్ని కవితల గురించైనా తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ ప్రత్యేక సంచిక వేసినందుకు ధన్యవాదాలు.

సామ్రాజ్యం.ఎమ్, కాకినాడ.

భద్రపరుచుకుంటాం

మే 30 ఆదివారం అనుబంధం పాఠక జన హృదయ కవాటాలను సాహితీ లోగిళ్లుగా మార్చివేసింది. ఇంత చక్కని సంచికను అందించినందుకు ప్రత్యేక అభినందన వందన మందార మాలలు. ముఖ్యంగా ఈ వారం విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 150 వ జయంతిని పురస్కరించుకుని ప్రచురించిన ప్రత్యేక సంచిక అద్భుతం, అనన్యసామాన్యం, వివరించేందుకు వర్ణనాతీతం. ఇంత చక్కని విషయాల పరంపరతో సంచికనిచ్చినందుకు అభినందనలు. ముఖ్యంగా పుస్తకం పేరు – అనువాదం తో ఎంతో విలువైన అభిప్రాయ మాలికతో ప్రచురించినందుకు ప్రత్యేక నమస్సులు. ఈ సంచికను ఎంతో అపురూపంగా భద్రపరుచుకుంటాం. ధన్యవాదాలు.

టి.వి.డి.ఎన్.రామారావు, విజయవాడ.

కాబూలీవాలా సంచికకే హైలెట్

రవీంద్రనాథ్ టాగూర్ స్పెషల్‌గా మే 30న వచ్చిన సంచిక ఫైల్ చేసుకునే విధంగా వుంది. ఇందులో 'విశ్వకవి విశిష్ట సృష్టి గోరా, కథకుడు టాగూర్, కవి హృదయాంజలి గీతాంజలి, కాబూలీవాలా కథ, జాతి గీతిక దేశ ప్రతీక, గురుదేవ్ – రంగస్థలం ఈ సంచికకే హైలెట్‌గా నిలిచాయి. ఇంకా రవీంద్రుని రచనల్లో



అనువాదం పొందినవి ఏవి, వాటిని ఎవరు అనువదించారు, ఎప్పుడు అనే విషయాలు కూడా బాగున్నాయి.

భార్గవ్, మమత, గుంటూరు.

రెండు కథలూ అలరించాయి

ఈవారం ప్రత్యేక సంచిక రవీంద్రనాథ్ టాగూర్ 150వ జయంతి సందర్భంగా ప్రచురించడం బాగుంది. కాబూలీవాలా కథ, చివరి పేజీలోని పిల్లల కథ కొత్తా పాతా కథ చాలా బాగున్నాయి. ఈ ప్రత్యేక సంచిక ద్వారా రవీంద్రనాథ్ టాగూర్ గురించి అంతగా తెలియని ఈ తరం వారు కూడా తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

మామిళ్లపల్లి సునీత, విజయవాడ.

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

నవ్వుల్ - పువ్వుల్

లీకేజ్

ప్రొఫెసర్ రాజారావు ప్లంబర్‌ను తమ కాలేజీకి పిలిపిస్తాడు.

ప్లంబర్: రమ్మన్నారట!

ప్రొఫెసర్: ఆ... ఏం లేదు ప్రశ్నాపత్రాలు ఎక్కడి నుంచి లీకవుతున్నాయో చూస్తావని!

5 మైళ్లు

పోస్ట్‌మ్యాన్: సర్! ఈ ఉత్తరం ఇవ్వడానికి ఐదు మైళ్ల దూరం నడిచి వచ్చాను.

ఉత్తరం తీసుకున్న వ్యక్తి: అంత దూరం ఎందుకు నడిచావయ్యా? పోస్టు చేయొచ్చు కదా!

అవునా?

రాజు: మీ నాన్న ఏ కారు కొన్నాడురా?

అజయ్: ఏమో నాకు గుర్తు లేదురా. అది 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

రాజు: అవునా! మా కారు పెట్రోల్‌తోనే స్టార్ట్ అవుతుంది.

బాధపడకండి

కస్టమర్: ఏంటయ్యా! ఈ పులుసులో ఈగ ఉంది.

బ్యారర్: బాధపడకండి సర్! బ్రెడ్‌లో ఉన్న సాలెపురుగు తింటుందిలే.

రాంగ్ నంబర్

కిరణ్ అరగంట సేపు ఫోన్ మాట్లాడి పెట్టేశాడు.

తండ్రి: ఇవాళ ఏమైందిరా! త్వరగా ఫోన్ పెట్టేశావు. రోజు గంటకు గానీ వదలవు కదా.

కిరణ్: ఇది రాంగ్ నంబరు.

ఎందుకు?

తండ్రి: ఏంట్రా! చీమల వరుసను గమనిస్తున్నావు?

కొడుకు: అమ్మ లడ్డూలు ఎక్కడ దాచిపెట్టిందో కనుక్కుందామని!

ఎందుకు వెళ్లాలి?

ఒక రోజు పొద్దునే తల్లి తన కొడుకును నిద్రలేపడానికి వెళ్తుంది.

తల్లి: లేరా! స్కూలుకు టైమవుతోంది.

కొడుకు: అమ్మా నేనెందుకు స్కూలుకెళ్లాలి? నేనెళ్లను.

తల్లి: నువ్వు ఎందుకు వెళ్లనంటున్నావో రెండు కారణాలు చెప్పు.

కొడుకు: పిల్లలు నన్ను అసహ్యించుకుంటారు. టీచర్లు కూడా నన్ను అసహ్యించుకుంటారు.

తల్లి: అది కారణమే కాదు. త్వరగా లే!

కొడుకు: నేనెందుకు స్కూలుకెళ్లాలో ఒక కారణం చెప్పు?

తల్లి: నువ్వు ఆ స్కూలు ప్రిన్సిపాల్‌వి కనుక!

నాకు వదిలేయ్!

పేషెంట్: ఈ నొప్పిని నేను భరించలేను. నాకు చావాలని ఉంది డాక్టర్.

డాక్టర్: నువ్వేం బాధపడకు. ఆ పని నాకు వదిలేయ్!

వ్యాసం

లలిత్ వాళ్ల క్లాస్ టీచర్ తన విద్యార్థులందరినీ క్రికెట్ మీద వ్యాసం రాయమని చెప్తారు. అందరూ రాశారు. కానీ లలిత్ మాత్రం రాయడు.

టీచర్: లలిత్! నువ్వెందుకు క్రికెట్ గురించి రాయలేదు.

లలిత్: వర్షం వచ్చినందువల్ల మ్యాచ్ ఆగిపోయింది టీచర్. అందుకే రాయలేదు.

స్ఫూర్తి

బి. హైమావతి,
ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు.

వివేచన పెంచిన 'వివాహ' చరిత్ర



మాది ఖమ్మం జిల్లా కేశవాపురం. అక్కడ హైస్కూలు లేకపోవడంతో ఐదవ తరగతి వరకు చదివి మానేశా. కానీ పుస్తకాలు చదవాలనే కోరిక మాత్రం బలంగా వుండేది. దొరికిన పుస్తకమల్లా చదివేదాన్ని. అక్కడికి 120 కిలోమీటర్ల దూరంలో వున్న జీళ్ల చెరువు లైబ్రరీలో సభ్యత్వం తీసుకున్నా. అక్కడి నుంచి పుస్తకాలు తెప్పించుకుని విసుగు లేకుండా చదివేదాన్ని. వారపత్రికలు, రంగనాయకమ్మ, పుస్తకాలు ఎక్కువగా ఇష్టపడేదాన్ని. ఇవేకాక మా ఇళ్లల్లో చదువొచ్చిన ఆడవాళ్లు రాత్రుళ్లు పౌరాణిక కథలు చదివి వినిపించేవారు. అలా లవకుశ యుద్ధం, బాల రామాయణం, సన్యాసమ్మ కథలు బాగా పరిచయమయ్యాయి. సుమతీ, వేమన శతకాలు చదివేదాన్ని. అందులోని మంచి లక్షణాలను నా జీవితానికి అన్వయించుకునేదాన్ని. వాటిలోని నీతిని ఆచరించాలనిపించేది. మంచిని తీసుకుంటూ నా జీవితంలో మచ్చ తెచ్చుకోకుండా బతకాలనుకునేదాన్ని. యద్దనపూడి, మాదిరెడ్డి, రంగనాయకమ్మ రచనలు చదివాను. రామాయణ విషవృక్షం చదివాక రామాయణంలోని లొసుగులు తెలిసొచ్చాయి. అప్పట్లో భక్తి కూడా వుండేది. అయితే తాపీ ధర్మారావు దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు? పుస్తకం చదివాక భక్తిభావం సన్నగిల్లింది. అలాగే నాకు పాతివ్రత్య ధర్మాలమీద, సేవలపై బాగా నమ్మకముండేది. క్రమేణా ఆ సంప్రదాయ పవిత్రతలను వాస్తవికంగా పరిశీలించడం మొదలెట్టాను. తిరునాళ్లలో చూసిన సంఘటనలు వాటిపై గౌరవం తగ్గించాయి.

నా పదిహేనవ ఏట (1969లో) వివాహమైంది. పదహారవయేట అత్తవారింటికెళ్లా. అసలు అత్తగారింటికి నేనే ఎందుకు వెళ్లాలనిపించేది. ఊరు దాటే వరకు ఏడ్చా. అప్పటికే పెళ్లంటే ఏంటి? మనకు అప్పటివరకు తెలియని అబ్బాయి ఇంటికి మనమే ఎందుకు వెళ్లాలి? వంటి అనేక ప్రశ్నలు నన్ను వేధిస్తుండేవి. ఆ దశలో తాపీ ధర్మారావు 'పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు' నాలోని సందేహాలకు సమాధానం చెప్పింది. ఆలోచనను పెంచింది. తెగల మధ్య యుద్ధాలు, జత కట్టడం, స్త్రీని సమాజం లొంగదీసుకున్న విధానం, మేనరికాలు–హాస్యం, పెళ్లిలో పురోహితుడు, ఆడమగ ప్రకృతి సంబంధాలు, అసమానంగా మార్చిన వివాహ వ్యవస్థ ఆవిర్భావం వంటి అంశాలు తెలుసుకున్నాను. 1972లో మా మరిది ద్వారా ఆ పుస్తకాలు అందాయి. ఇవి చదివితే బయట ఏం జరుగుతుందో తెలుస్తుందని ఇచ్చేవాడు. చదివాక ఏమనిపించిందని అడిగేవాడు. పుస్తకంలో తెలుసుకున్నవి కొన్ని చెప్పినా కొన్ని మాత్రం నా మనసులోనే దాచుకునేదాన్ని. వరుసయ్యేవారి సరసాలు కూడా ఈ పుస్తకంలో కనిపించాయి. బయట అక్క భర్త మరదలిని ఇబ్బంది పెట్టడం గమనిస్తుండేదాన్ని. నిజజీవితంలోని అంశాలను ఈ పుస్తకంలో రాసినట్టనిపించేది. అదే విధంగా పెళ్లి తంతు, ఆచారాలు తెలిశాయి. పెళ్లి తర్వాత పడబోయే కష్టాలన్నీ తెలిశాయి. పాతివ్రత్యానికి సంబంధించి కూడా ఇందులో చాలా రాశారు. రకరకాల సమాజాల్లో, తెగల్లో స్త్రీలు, పురుషులు స్వేచ్ఛను అనుభవించారు. కానీ వారు ఒక భర్తతో, భార్యతో జీవించినప్పుడే సుఖంగా వున్నారని, మిగతా సమయాల్లో బాధలు పడ్డారనిపించింది. కొన్ని సమయాల్లో ఆచారాలు ఉపయోగపడ్డాయనిపించింది. భీష్మారావుగారు దూరమైన

ఆ వివాహ పద్ధతి ప్రకారం అతనికి ఆమె మీద అన్ని హక్కులూ వచ్చేస్తాయి. దాంతో నేను నా భార్యను కొట్టొచ్చు. తిట్టొచ్చు. కిరోసిన్ పోయొచ్చు. కొత్తరకంగా చంపొచ్చు అనుకుంటున్నాడు. పైగా ప్రేమికులు కూడా అమ్మాయిల మీద పూర్తి హక్కులున్నట్టు భావిస్తున్నారు. తనకు ఇష్టంలేదన్నా వినిపించుకోకుండా యాసిడ్ పోయడానికి, కత్తులతో దాడులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. ఆధునికత, ప్రపంచీకరణ అంటూనే అత్యంత అనాగరికంగా, అమానుషంగా వ్యవహరిస్తున్నారు. విశ్వాసాలు, వేడుకలు అన్నీ ఆడంబరాలుగా మారి మూఢత్వాన్ని పెంచుతున్నాయికాని నిజంగా మంచి విలువలు మంటగలుస్తున్నాయి.

ఉదాహరణకు పెద్దలను గౌరవించడం సంప్రదాయం. తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడడం సంప్రదాయం. ఇలాంటివాటిని ఆచరించడంలో ఉపయోగం వుంది. వాటన్నిటినీ వదిలేస్తున్నారు. అమ్మానాన్నలను అవసాన దశలో వృద్ధాశ్రమాల పాల్జేసి స్వేచ్ఛగా వుంటున్నారు. స్త్రీని బానిసను చేసే పెళ్లి తంతును నేటి యువతైనా మార్చాలి. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దండల మార్పిడి వివాహాలను ప్రోత్సహించారు. ఇప్పటికైనా యువత వీటిని అనుసరిస్తే ప్రయోజనకరంగా వుంటుంది. ఈ ఫ్యూడల్ ఆలోచనల నుంచి బయటపడడానికి వీలుంటుంది. తాపీవారి పుస్తకాలు అందుకు గొప్ప దోహదకారులని నా ఉద్దేశం. శాస్త్రీయ అవగాహనను సులభంగా పెంచుతాయి.

సందర్భంలో ఒంటరిగానే జీవించడానికి ఇష్టపడ్డాను. పిల్లలకు ఇప్పటికి చెప్తుంటాను. మంచి ఆచారాలను పాటించడంలో తప్పులేదు. చెడ్డవైతే పక్కన పెట్టాలని.

తెలియకుండానే నాలో దేశభక్తి బీజాలుండేవి. 3వ తరగతిలో వున్నప్పుడు గాంధీజీ అహింస గురించి మా టీచరు పాఠం చెప్పారు. అప్పటి నుంచి మాంసం తినడం మానేశా. (భీష్మారావు గారు ఎలాగైనా అలవాటు చేయాలని చూసేవారు. నాకు ఇష్టం లేదని చెప్పేదాన్ని. పైగా ఆయన చంద్ర పుల్లారెడ్డి గారి సానుభూతి పరులుగా వుండేవారు. ఒకరిని చంపి న్యాయం చేస్తాననడం ఏంటని ప్రశ్నించేదాన్ని. తిరిగి బాబును కడుపుతో వున్నప్పుడు భీష్మారావుగారే బలవంతంగా అలవాటు చేశారు.) మా మేనమామ సినిమా పుస్తకాలు తెచ్చిచ్చేవారు. అందులో నాకు నచ్చిన పాటలను కంఠస్తం చేసేదాన్ని. దాదాపు 1975 నుంచి 1985 వరకు కిరోసిన్ దీపపు బుడ్డి కింద, పండు వెన్నెల్లో దొరికిన పుస్తకమల్లా చదువుకునేదాన్ని. అందులో కమ్యూనిస్టు సాహిత్యం, ఇతర పుస్తకాలు కూడా వుండేవి.

అప్పట్లో యుజి కెళ్లాలని ఆలోచనల్లో వున్నారాయన. దాంతో వ్యవసాయం మానేసి ఖాళీగా వుండిపోయారు. ఏదో ఒక పనిలో వుండాలన్నది నా కోరిక. పైగా నన్ను పుట్టింట్లో వదిలేసి పార్టీలో తిరుగుతుండేవారు. అది నాకు నచ్చలేదు. అలా చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని కూడా బెదిరించా. పైగా అందరి మధ్య వుంటూ సమాజం కోసం పనిచేయమని కోరాను. ఇలా అడగడంలో నా స్వార్థం కూడా వుంది. అప్పుడాయన ఇంటిపట్టునే వుంటారనుకునేదాన్ని. పైగా పిల్లలు కలగకుండా ఆపరేషన్ చేయించుకుంటానన్నారు. అది నాకు ఇష్టం లేకపోయింది. పాపను కనాలన్న కోరిక వుండేది. నా అభిప్రాయాలకు, స్వేచ్ఛకు విలువనివ్వాలని కోరుకునేదాన్ని.

సిపిఎం పని పద్ధతులు నచ్చి 1979-80లో ఆ పార్టీలో చేరారు. చింతూరు వచ్చాం. పుస్తకాలు ఇష్టంగా చదువుతానని పార్టీ లైబ్రరీ ఇన్‌చార్జిగా పెట్టారు నన్ను. నాలుగేళ్లు అక్కడ పనిచేశా. 5వ సంవత్సరంలో పార్టీ సభ్యత్వం తీసుకున్నా. నక్సలైట్ల నుంచి ఆయనకు బెదిరింపు వచ్చింది. మా అన్న రమ్మన్నారు. ప్రజల పని మధ్యలో వదిలేసి వెళ్లలేం. రెండోది ఎక్కడికని వెళతాం. ఎప్పటికైనా మళ్లీ ఇక్కడకు రావాల్సిందే. ఎప్పుడైనా ప్రమాదం తప్పదు. చావు తప్పదు. అని ఆలోచించుకుని అక్కడే వుండిపోయాం. 85 నవంబరులో ఆయనమీద దాడి చేసి చంపేశారు. అప్పుడు కూడా 'ఇలా నన్ను నరికేయడం వల్ల మీకేం వస్తుంది?' అనే ప్రశ్నించారాయన. అప్పుడే తన ఆశయాలు కాపాడాలని నిశ్చయించుకున్నాను. జండాను నిలబెడితే చనిపోయినా బతికున్నట్టేనని ఆయన చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. మార్క్సిస్టు జండాను పీకేసి తమ జండాను పాత్తామని కాంగ్రెస్, సిపిఐవారు అన్నప్పుడు జనాలు వ్యతిరేకించారు. ఆనాడు వారిచ్చిన స్ఫూర్తితోనే నేను పార్టీకోసం నిలబడాలని నిర్ణయించుకున్నాను. ఐద్వాలో పనిచేస్తూ స్త్రీ సమస్యలమీద అధ్యయనం మొదలెట్టా.

నాకు పెళ్లయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో మార్పులొచ్చాయి. తినే తిండిలోగానీ, కట్టే బట్టలోగానీ, వాడే వస్తువుల్లోగానీ... ఎన్నో మార్పులొచ్చాయి. కానీ వివాహ పద్ధతిలో మాత్రం మార్పు రాలా. మహిళలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారు. చట్టాలు తెచ్చుకున్నారు. వివాహ వ్యవస్థలో మార్పు మాత్రం కోరుకోవడం లేదు. స్త్రీని అణచిపెట్టే సంప్రదాయాలను, పద్ధతులనే అంగీకరిస్తున్నారు. యువత కూడా కొత్త కొత్త సాంకేతిక విద్యలు నేర్చుకుంటున్నారు. నాగరికత పుట్టిపడే దుస్తులు వేసుకుంటున్నారు. కానీ పెళ్లి దగ్గరకొచ్చేసరికి బాజాభజంత్రీలు కావాల్సిందేననుకుంటున్నారు. పట్టుచీర కట్టాల్సిందేనంటున్నారు. అర్థంకాని మంత్రాలు వింటూ పెళ్లి తంతు కానిచ్చేస్తున్నారు. స్త్రీ పురుషుడికి లొంగివుండాలి. భార్య మీద భర్తకు పూర్తి హక్కులు ఇచ్చేస్తున్నారు. నేటి పురుషుడు కూడా అదే కోరుకుంటున్నాడు. ఆ వివాహ పద్ధతి ప్రకారం అతనికి ఆమె మీద అన్ని హక్కులూ వచ్చేస్తాయి. దాంతో నేను నా భార్యను కొట్టొచ్చు. తిట్టొచ్చు. కిరోసిన్ పోయొచ్చు. కొత్తరకంగా చంపొచ్చు అనుకుంటున్నాడు. పైగా ప్రేమికులు కూడా అమ్మాయిల మీద పూర్తి హక్కులున్నట్టు భావిస్తున్నారు. తనకు ఇష్టంలేదన్నా వినిపించుకోకుండా యాసిడ్ పోయడానికి, కత్తులతో దాడులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. ఆధునికత, ప్రపంచీకరణ అంటూనే అత్యంత అనాగరికంగా, అమానుషంగా వ్యవహరిస్తున్నారు. విశ్వాసాలు, వేడుకలు అన్నీ ఆడంబరాలుగా మారి మూఢత్వాన్ని పెంచుతున్నాయికాని నిజంగా మంచి విలువలు మంటగలుస్తున్నాయి.

ఉదాహరణకు పెద్దలను గౌరవించడం సంప్రదాయం. తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడడం సంప్రదాయం. ఇలాంటివాటిని ఆచరించడంలో ఉపయోగం వుంది. వాటన్నిటినీ వదిలేస్తున్నారు. అమ్మానాన్నలను అవసాన దశలో వృద్ధాశ్రమాల పాల్జేసి స్వేచ్ఛగా వుంటున్నారు. స్త్రీని బానిసను చేసే పెళ్లి తంతును నేటి యువతైనా మార్చాలి. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దండల మార్పిడి వివాహాలను ప్రోత్సహించారు. ఇప్పటికైనా యువత వీటిని అనుసరిస్తే ప్రయోజనకరంగా వుంటుంది. ఈ ఫ్యూడల్ ఆలోచనల నుంచి బయటపడడానికి వీలుంటుంది. తాపీవారి పుస్తకాలు అందుకు గొప్ప దోహదకారులని నా ఉద్దేశం. శాస్త్రీయ అవగాహనను సులభంగా పెంచుతాయి. ★

నా పదిహేనవ ఏట (1969లో) వివాహమైంది. పదహారవయేట అత్తవారింటికెళ్లా. అసలు అత్తగారింటికి నేనే ఎందుకు వెళ్లాలనిపించేది. ఊరు దాటే వరకు ఏడ్చా. అప్పటికే పెళ్లంటే ఏంటి? మనకు అప్పటివరకు తెలియని అబ్బాయి ఇంటికి మనమే ఎందుకు వెళ్లాలి? వంటి అనేక ప్రశ్నలు నన్ను వేధిస్తుండేవి. ఆ దశలో తాపీ ధర్మారావు 'పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు' నాలోని సందేహాలకు సమాధానం చెప్పింది. ఆలోచనను పెంచింది. తెగల మధ్య యుద్ధాలు, జత కట్టడం, స్త్రీని సమాజం లొంగదీసుకున్న విధానం, మేనరికాలు-హాస్యం, పెళ్లిలో పురోహితుడు, ఆడమగ ప్రకృతి సంబంధాలు, అసమానంగా మార్చిన వివాహ వ్యవస్థ ఆవిర్భావం వంటి అంశాలు తెలుసుకున్నాను. 1972లో మా మరిది ద్వారా ఆ పుస్తకాలు అందాయి. ఇవి చదివితే బయట ఏం జరుగుతుందో తెలుస్తుందని ఇచ్చేవాడు. చదివాక ఏమనిపించిందని అడిగేవాడు. పుస్తకంలో తెలుసుకున్నవి కొన్ని చెప్పినా కొన్ని మాత్రం నా మనసులోనే దాచుకునేదాన్ని. వరుసయ్యేవారి సరసాలు కూడా ఈ పుస్తకంలో కనిపించాయి. బయట అక్క భర్త మరదలిని ఇబ్బంది పెట్టడం గమనిస్తుండేదాన్ని. నిజజీవితంలోని అంశాలను ఈ పుస్తకంలో రాసినట్టనిపించేది. అదే విధంగా పెళ్లి తంతు, ఆచారాలు తెలిశాయి. పెళ్లి తర్వాత పడబోయే కష్టాలన్నీ తెలిశాయి.

చేజారిన 'పసి'డి చిత్రం



అమాయకత్వపు సోయగాలన్నీ
వర్తక సామ్రాజ్యపు గడసరి రంగుల్ని
పులుముకుంటున్నాయి
నిర్మలమైన మనసు పొరల్లో
విషబీజాల్ని నాటడమూ కళే!
అంతరంగంలో ఎగసిపడే ఆక్రోశాన్ని
తెరకెక్కించడమూ కళే!!
రేటింగుల పరంపరలో
భావోద్వేగాలే పెట్టుబడులైనాయి
నలిగిపోతున్న మనసు చిత్రాల
కన్నీటి వెల్లువలు కాసులు కురిపించే
ధనాగారాలైనాయి
గుజ్జనగూళ్ళు, కోతి కొమ్మచ్చిల
చిరునామాలకు కాలం చెల్లి
ఆటల వేదికపై లక్షలాది 'టీవీ'క్షకుల్ని
మంత్రముగ్ధుల్ని చేయాల్సిన
లక్షలెన్నో కళ్లముందు సాక్షాత్కరిస్తూ....
జీవితాంతం వెన్నంటి వుండే
పసితనపు పరిమళాలను గుంభనంగా దొంగలించాయి!
పరుగులు పెట్టించే పతంగులు
తుళ్లిపడే తూనీగలు
వేడుక చేసే బొమ్మల పెళ్లిళ్లు
మౌనముద్రలోకి నిష్క్రమించాయి
భవిష్యత్ తరాలకు బాల్యం
బోగట్టా చెప్పేదెవరు?

- శ్రీలక్ష్మీ ప్రశాంతి కడెం

శిల్పించాలని వుంది

మానవ సంబంధాల చిక్కుముడి విప్పుతున్నాను
ముళ్లు గుచ్చుకుంటున్నాయి బాకులు తిగుతున్నాయి
తుపాకులు పేలుతున్నాయి
ఏళ్ల తరబడి తపస్సు చేసి యెండి
గడ్డకట్టిన జడలా వున్నాయి
తెగుతున్నాయి రాలుతున్నాయి
విడివడకున్నాయి ముడివీడకున్నాంయి
ఏదీ సులభం కాదు ఏదీ కష్టం కాదు!
తను బతకాలని ఎదుటివాడు మరణించాలని
తను గెలవాలని ఎదుటివాడు ఓడాలని
తను ఏలాలని ఎదుటివాడు ఏలబడాలని
స్వార్థం చిత్తకార్తె ప్రవాహంలా వుంది!
కోట్లకు పడగెత్తిన వార్ని ప్రశ్నిస్తే స్వరం తప్పిస్తున్నారు
భూకబ్జా దారుల్ని ప్రశ్నిస్తే అంగవైకల్యం చేస్తున్నారు
ఆకాశ హర్మ్యాల్ని ప్రశ్నిస్తే నివాసానికి నిప్పు పెడుతున్నాయి
సంబంధాలు కత్తుల బోను అనుకోలేదు
భయపడేవారిని చూసి నీడ భయపెడుతుంది!
కట్నం అడక్కుండానే చేతలు కావాలంటాయి
ఉదయం సమర్పిస్తే సాయంత్రం మళ్లీ ఏదీ అంటాయి
సాయంత్రం ముట్టజెప్తే మళ్లీ ఉదయం ఏదీ అంటాయి!
వాటా వద్దంటూనే యుద్ధం ప్రకటిస్తారు
ఆస్తిలో సింహభాగం తనదే అంటారు
పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీలు దాసోహమంటారు
తల్లిదండ్రుల పింఛను ముందేసుకు కూర్చుంటారు
సోదర సోదరీమణుల మధ్య భాగహారం తేలదు
ఘర్షణలు ముష్టియుద్ధాలు హత్యలు
చంపబడింది ఎవరో తెలుసు
చంపింది ఎవరో తెలుసు
న్యాయం నేరస్తుల కోసం వెతుకుతుంటుంది
తల్లీదండ్రి పంచబడతారు
అమావాస్యకు పౌర్ణమికి ఇంటింటికి మారుతుంటారు
కూరలో కరేపాకులా బతుకులు ఈడుస్తుంటారు
తాగటం జన్మహక్కని చాటుతారు
తాగనివాడు మరుజన్మలో మహిషమంటూ జోస్యం చెపుతారు!
మనుషుల్ని శిల్పించాలని వుంది
మానవ సంబంధాల్ని పునరుద్ధరించాలని వుంది
మరణానికి భయపడితే రోజూ మరణమే
ఏదీ సులభం కాదు ఏదీ కష్టంకాదు!

- అడిగోపుల వెంకటరత్నం

సౌత్ ఇండియన్ చికెన్ రోస్టు

కావలసిన వస్తువులు

బాయిలర్ చికెన్ - అరకిలో
అల్లం - అరంగుళం ముక్క
వెల్లుల్లిపాయ - 1
పెద్ద వుల్లిపాయ - 2
పచ్చిమిరపకాయలు - 4
దనియాలపొడి - 1 టేబుల్‌స్పూన్
కారం - 2 స్పూన్లు
మీగడ పెరుగు - 2 స్పూన్లు
పసుపు - కొద్దిగా
లవంగాలు - 8
ఉప్పు - సరిపడినంత
దాల్చినచెక్క - రెండు అంగుళాల ముక్క

వేయించేందుకు :

సరిపడా నూనె
లవంగాలు - 2
దాల్చినచెక్క - 2 అంగుళాల ముక్క
అనాసపువ్వు - 1
పొదినా - కొంచెం
ఉప్పు - సరిపడినంత

తయారుచేసే పద్ధతి

చికెన్ ముక్కలను కడిగి పక్కన పెట్టుకోవాలి. లవంగాలు, అల్లం, దాల్చిన చెక్క, వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు అన్నీ కలిపి ముద్దగా నూరుకోవాలి.

చికెన్ ముక్కలలో ఈ ముద్దను, పసుపు, ఉప్పు, కారం, పెరుగు వేసి కలిపి తగినంత నీరుపోసి ఉడకనివ్వాలి. నీరు ఇంకేంతవరకు ఉడకనిచ్చి దింపి పక్కన పెట్టుకోవాలి.

కళాయిలో నూనె వేసి వేడెక్కిన తర్వాత లవంగాలు, దాల్చినచెక్క, అనాసపువ్వు, యాలుక్కాయలు, పుదినా ఆకులు వేసి వేయించాలి. కూరనుండి చికెన్ ముక్కలను ఊరుపు లేకుండా తీసి నూనెలో ఎర్రగా వేయించాలి. ఇప్పుడు మిగిలిన ఊరుపు వేపుడులో వేసి మాడకుండా ముక్కలు కరకరలాడేటట్లు వేయించి కొత్తిమీర చల్లి వడ్డించుకోవచ్చు.

చికెన్ మంచూరియా

కావలసిన పదార్థాలు

చికెన్ - కిలో
కార్న్‌ఫ్లోర్ - 10 గ్రా
వెల్లుల్లి - 20 గ్రా
పచ్చిమిర్చి - 25 గ్రా
అజినమోటో - 1 టేబుల్ స్పూన్
ఉప్పు - తగినంత
సోయాసాస్ - 1 1/2 స్పూన్లు
కోడి గుడ్లు - 2

తయారుచేసే పద్ధతి

చికెన్ చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. గుడ్లను పగలకొట్టి పాత్రలో వేసి, దానిలో కార్న్‌ఫ్లోర్‌ను బాగా కలపాలి. దీనిని చికెన్ ముక్కలపై వేసి బాగా కలియబెట్టాలి. కొంచెం సేపు ఊరనిచ్చి, నూనెలో ఎర్రగా వేయించాలి.

పచ్చిమిర్చి, వెల్లుల్లి బాగా సన్నగా తరిగి కొద్దిగా నూనె వేసి, పైన వేయించి పెట్టుకున్న చికెన్ ముక్కలను దానికి చేర్చాలి. అజినమోటో, సోయాసాస్, ఉప్పులను మిశ్రమానికి చేర్చి ముక్కలు మునిగేలా నీళ్లు పోసి సన్నని సెగపై నీరంతా ఇగిరి ముక్కలు పొడి పొడిగా అయ్యేంతవరకు వుంచి వేడిగా వడ్డించండి.

స్పెషల్ చికెన్ మసాలా

కావలసిన పదార్థాలు

చికెన్ - 1 1/2 కిలోలు
ఉల్లిపాయలు - 4 పెద్దవి
కొత్తిమీర - కొద్దిగా
గరం మసాలా - 1 టేబుల్ స్పూన్
సాంబార్ పొడి - 1 టేబుల్ స్పూన్
పసుపు - అర టేబుల్ స్పూన్
లవంగాలు - 4
దాల్చిన చెక్క - 2 ముక్కలు
టమాటాలు - 5
నూనె - అరకప్పు

ముద్దగా నూరేందుకు

గసగసాలు - 3 టేబుల్ స్పూన్లు
కందిపప్పు - 1 టేబుల్ స్పూన్
వేరుశనగపప్పు - 1 టేబుల్ స్పూన్
కొబ్బరికాయ - 1 చిప్పు
వెల్లుల్లిపాయ - 1
అల్లం - 2 అంగుళాల ముక్క

అలంకరణకు :

గట్టిగా వుడికించిన గుడ్లు - 4
బంగాళాదుంప చిప్స్ - 100 గ్రా

తయారుచేసే పద్ధతి

చికెన్‌ను కాస్త పెద్దముక్కలుగా వుండాలి. కొంచెం ఉప్పును ఆ ముక్కలకు రాసి కొంచెంసేపు ఊరబెట్టాలి. బాణలిలో నూనెవేసి ఉల్లిముక్కలను దోరగా వేయించాలి. ముద్దగా నూరిన మసాలాను అందులో వేసి కలపాలి. లవంగాలు, దాల్చినచెక్క, యాలుకలు, తరిగిన టమాటా, గరం మసాలా, సాంబార్ పొడి, పసుపు, తరిగిన కొత్తిమీరలను దానికి చేర్చండి. 6 కప్పుల నీళ్లు పోసి చికెన్ ముక్కలను ఉప్పువేసి సన్నని మంటపై బాగా వుడకనివ్వాలి.

చికెన్ ముక్కలు చక్కగా ఉడికిన తర్వాత దించి సర్వింగ్ డిష్‌లో వేయాలి. కోడిగుడ్లను నిలువుగా నాలుగు భాగాలుగా కోసి మధ్యలో వుంచాలి. బంగాళాదుంప చిప్స్‌ను సర్దాలి. వాటిపై కొద్దిగా సాల్ట్‌ను, తరిగిన కొత్తిమీరను చల్లి వేడిగా వడ్డించాలి.

చికెన్ ఇరానీ

కావలసిన పదార్థాలు

చికెన్ - కిలో
ఉల్లిపాయలు - పావుకిలో
టమాటాలు - పావుకిలో
అల్లం వెల్లుల్లి ముద్ద - 20 గ్రా
నూనె - 200 గ్రా
నూరిన పచ్చిమిర్చి ముద్ద - 10 గ్రా
గుడ్లు - 2
కొత్తిమీర - 1 కట్ట
వెన్న - 60 గ్రా
దాల్చినచెక్క - 2 అంగుళాల ముక్క
బిరియానీ ఆకులు - 2

తయారుచేసే పద్ధతి

చికెన్‌ను పెద్ద ముక్కలుగా కోసుకుని శుభ్రం చేసుకోవాలి. బాండీలో నూనె వేడిచేసి దాల్చిన చెక్క, బిరియానీ ఆకులు వేసి వేయించాలి. టమాటా ముక్కలు, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లిపాయల ముక్కలు, తరిగిన కొత్తిమీర వేసి కలపాలి. పచ్చిమిర్చి ముద్దను వేసి మరో రెండు నిమిషాలు కలుపుతూ వేగనివ్వాలి. దానికి చికెన్ ముక్కలను చేర్చి 20 నిమిషాలు వుడకనివ్వాలి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. సరిపడా నీళు పోసి, మూతపెట్టి, సన్నని మంటలో ముక్క మెత్తబడేంతవరకు ఉడకనివ్వండి. ముక్క ఉడికిన తర్వాత గుడ్డు పగలకొట్టి ఒక పాత్రలోవేసి బాగా గిలక్కొట్టాలి. దాన్ని ఉడుకుతున్న చికెన్‌లో వేసి బాగా కలపాలి. మరో ఐదు నిమిషాలు కలుపుతూ ఉడకనివ్వాలి. దానిపై వెన్నను వేయాలి. కాసేపు వుంచి స్టౌమీద నుండి దించి తరిగిన కొత్తిమీర ఆకులు వేయాలి. ★


చికెన్ మంచూరియా


సౌత్ ఇండియన్ చికెన్ రోస్టు


స్పెషల్ చికెన్ మసాలా


చికెన్ ఇరానీ

సీరియల్

వియత్నాం గెరిల్లా



జరిగినకథ:
హోవ్ పై కమిటీ ఉత్తర్వుల మేరకు ఉత్తర కమిటీలో చేరడానికి అందరి దగ్గరా సెలవు పుచ్చుకుని బయలుదేరుతుంది. యుద్ధ విరమణ తర్వాత జంగ్ కూడా ఉత్తర ప్రాంతం వెళ్లిపోతాడు. ప్రతి ఉత్తరంలోనూ హోవ్‌ను మర్చిపోనని రాసేవాడు. హోవ్ పిల్లలను చూడకుండా రెండేళ్లపాటు ఆసుపత్రిలో వుంటుంది. హోవ్ పిల్లలు చైనాలో చక్కగా చదువుకుంటున్నారు. పిల్లల గురించి చెప్పేటప్పుడు హోవ్ మొహంలో సంతోషం తొణికిసలాడేది. ఈ వేసవి సెలవుల్లో పిల్లలిద్దరూ ఇక్కడకువస్తారని చెప్తుంది. కానీ వుండేకొద్దీ హోవ్ ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ తర్వాత...

మూలం: **బుయ్‌డక్ ఆయ్**

20వ భాగం

తెలుగు: **కొల్లి సత్యనారాయణ**

"**మం**చిది ఆస్పత్రి నుండి నువ్వు వెళ్లిపోయేటప్పుడు ఆ నర్సుకు గుడ్‌బై చెప్పు. చెబుతావా?"

సమాధానం చెప్పకుండా నవ్వాను.

"పెళ్లి చేసుకోవాలని వుంటే చెప్పు. ఆ విషయం నేను చూస్తాను. అక్కర్లేక పోయినా చెప్పు. విషయం అరకొరగా విడిచిపెట్టడం మంచిది కాదు. ఆమె నా చిన్న చెల్లెలు తెలుసా?" అన్నది హోవ్.

నేను నవ్వుతూనే వున్నాను. ఆమె హాస్యమాడుతున్నదని తెలుసు. వాస్తవంగా ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాలన్న కోర్కె నాకు లేదు. అయినప్పటికీ ఆ విషయం ప్రస్తావించేసరికి నేను ఒంటరితనం ఫీలయ్యాను. ఆస్పత్రిలో రెండు నెలలకుపైగా గడిపాను. తమ తమ పనులకు అంకితమైన డాక్టర్ల నుండి నర్సుల వరకు ఇక్కడే కలుసుకున్నాను. ఆమె జీవిత చరిత్ర విన్నాను. సాధారణంగా వున్నా అందంగా వుంది. అది నా ఆలోచనలకు ఎంతో మేత సమకూర్చింది. ఇంకా అదే ఆలోచిస్తున్నాను. ఆమె ఉత్తర ప్రాంతంలో వుంటోందని, జౌళి మిల్లులో పనిచేస్తోందనీ, నాకు తెలుసు. అయితే, నైపుణ్యంగల వర్కరనీ, ఒకేసారి నాలుగు కదుళ్ల దగ్గర పనిచేయగల సామర్థ్యం వుందని తెలుసు. ఆ విషయం నన్నేమీ ఆశ్చర్యపరచలేదు. ఆమె గత చరిత్ర, వర్తమాన, భవిష్యత్ కాలాలకు ఒక హామీ ఇచ్చింది. ఎన్నో కష్టాలు అనుభవించిన వ్యక్తి దేశ పునర్నిర్మాణంలో ఒక్క క్షణం కూడా బద్ధకించదనీ, విముఖంగా వుండదని నాకు నమ్మకం వుంది.

13

ఆ సంవత్సరం వసంత కాలం త్వరగా అయిపోయినట్లుగా వుంది. నేను, ఆసుపత్రి నుండి వెళ్లిన తర్వాత హోవ్ జబ్బు హఠాత్తుగా తీవ్రమయ్యింది. తరచూ ఆస్పత్రికి వెళ్తుండేవాడిని. వాగ్దానం చేసిన ప్రకారం పుస్తకాలు తీసుకెళ్లి ఇచ్చాను. వాటిని ఎంత వరకు చదివిందో తెలియదు. మెడమీద వాపు మరింత పెరిగింది. పిచ్చి తలనొప్పి కూడా ఎక్కువైంది. తిరగడం మానేసి, మంచాన్ని అంటిపెట్టుకుని వుంటోంది. చల్లగావున్న రోజున మనసు శాంతంగా వుంటోంది. కానీ రాత్రివేళ ఉమ్మదీసినప్పుడు మాత్రం స్పృహలో వుండేది కాదు. తరచుగా నేను వెళ్లి మంచం పక్కనే కూర్చునే వాడిని. అయితే ఆ విషయం ఆమెకు తెలిసేది కాదు.

ఒకనాటి చల్లటి సాయంకాలం ఆస్పత్రికి వెళ్లాను. నర్సు హీన్ నన్ను లోనికి తీసుకెళ్తూ "ఈ మధ్యాహ్నం ఆమెకు మళ్లీ స్పృహ పోయింది" అంది విచారంగా.

"ఏం అంటోంది?"

"పిల్లల్ని మాత్రం పేరు పెట్టి పిలుస్తోంది. తర్వాత గొణుగుతోంది. ఏమీ అర్థం కావడంలేదు. స్పృహలో వున్నప్పుడు దేనికోసమో వెదుకుతున్నట్లు పక్కంతా తవుళ్లాడుతుంది. కళ్లంట నీరు పెట్టుకుంటుంది. రాత్రింబవళ్లు నేను అక్కడే వుంటున్నాను. ఎంతో విచారంగా వుంది" అంది నర్సు.

ఆందోళనతో నా హృదయం బరువెక్కింది. త్వరత్వరగా నర్సు వెనకాల నడుస్తున్నాను. గదిలోకి వెళ్లిన తర్వాత బెడ్ వద్దకు తీసుకెళ్లి.

"నిన్ను చూడటానికి ఎవరో వచ్చారు" అన్నది నర్సు.

కుర్చీ తెచ్చి మంచం పక్కన వేసుకుని కూర్చున్నాను. ఆమె కదలకుండా పడున్నది. బాగా పాలిపోయి వుంది. సన్నబడింది. బలహీనంగా వున్నట్లు వున్నా, కళ్లలో కాంతి తగ్గలేదు. నా వంక చూసి నవ్వడానికి ప్రయత్నించింది.

"కులాసాగా వుందా?" అని అడిగాను.

అవును కాదన్నట్లు తలూపింది. తెల్లని తడిబట్ట తెచ్చి నర్సు ఆమె నుదిటిపై వుంచి పట్టుకుంది. చలా సేపటికి గానీ ఆమె మాట్లాడలేకపోయింది.

"నాకు ఆపరేషన్ చేయబోతున్న సంగతి తెలుసా? కనీసం అయిదు రోజులలో చేస్తారు"

"నిజంగానా?"

"డాక్టర్ గారు నిర్ణయించారు. అందుకు అంగీకరించాను"

"ఆపరేషన్ చేసిన తర్వాత పూర్తిగా నయమవుతుంది"

"నేనూ ఆ నమ్మకంతోనే వున్నాను. కానీ..."

"ఏమిటి?"

"పిల్లలు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదు. దురదృష్టం"

"ఆందోళన పడకు. ప్రశాంతంగా వుండు. ఆపరేషన్ విషయం ఆలోచించు. పిల్లలు వస్తే, నేను వెళ్లి నీ తరపున స్వాగతం చెప్పి తీసుకొస్తా" అన్నాను.

"నువ్వు ఆ పని చేస్తే, నీ మేలు మరచిపోలేను.

"చేయలేక పోవడానికి కారణం కనపడడం లేదు. దానిని గురించి ఆందోళన పడకు"

హావ్ మెదలకుండా పడుకుంది. దేనిని గురించో తీవ్రంగా ఆలోచిస్తున్నట్లుగా వుంది. కొంతసేపు అలాగే వుంది.

"నేను అన్నదానికి ఏమీ అనుకోకు. దురదృష్టవశాత్తు నేను చనిపోయినా, పిల్లల గురించి భయపడాల్సిన పనిలేదు. అంతేనా? వాళ్ల భవిష్యత్తుకు నేడు గ్యారంటీ వుంది. ఈ మానవ జీవితంలో వాళ్లు మంచి మానవులుగా తయారవుతారు. వాళ్లు ఎలా వున్నారో చూడలేకపోతున్నందుకు మాత్రమే నాకు విచారంగా వుంది" అన్నది నెమ్మదిగా.

"నీవు చెప్పింది రైట్. ఒకవేళ ఏదన్నా జరిగితే మంచి రాచబాట మీద పిల్లలు ముందుకుపోతారు. కానీ, చావుని గురించి ఎందుకు ఎక్కువగా ఆలోచిస్తావ్? నిరాశతో వుండకు. నువ్వు చనిపోతావని నేను అనుకోవడం లేదు"

ఈమాటలకు హావ్ తబ్బిబ్బై, నావంక ఒకసారి తేరిపార చూసింది. కానీ వెంటనే తేరుకుని చేతులు రొమ్ముపై పెట్టుకుని కప్పువంక చూస్తూ,

"చావును గురించి ఇక ఆలోచించను. చిన్నప్పుడు ఒకసారి చావాలనుకున్నాను. కానీ, ఇప్పటి వరకు బతికాను. ఈ జీవితాన్ని విడిచిపెట్టను. పిల్లల విషయంతోపాటు ఆలోచించవలసిన ఇతర విషయాలు కూడా వున్నాయి. ఇంకా కామ్రేడ్స్ వున్నారు. ఇంకా ఎక్కువ శ్రమ పడమని ప్రస్తుత జీవితం కోరుతోంది.

"నావంతు కర్తవ్యం నెరవేర్చవలసి వుంది. నేను బతుకుతాను. బతకాలి. ఇంకా దక్షిణప్రాంతం, మనదేశంలో సగం నేటికీ అణచబడే వుంది"

కొంచెం సేపు ఆగి, పెదవులు కొరుక్కుంది. అవి పాలిపోయి వున్నాయి.

ఎక్కువ సేపు మాట్లాడడం వల్ల ఆమె అలసిపోతుందనే భయంతో మెదలకుండా కొంచెం సేపు కూర్చుని

"మంచిది. నేను వెళ్తున్నాను. ప్రశాంతంగా పడుకో" అని చెప్పి బయలుదేరాను.

"ఏదన్నా జరిగితే, నువ్వు సహాయపడతావని ఆశిస్తాను.గుడ్‌బై"

"సరేలే, శాంతంగా వుండు"

గది నుండి బయటికి వచ్చాను. విచారం, జబ్బుపట్ల ద్వేషంతో నెమ్మదిగా నడుస్తున్నాను. యుద్ధం ఇదివరకే ఆమెను నాశనం చేసింది. శాంతి ఏర్పడిన తర్వాత జబ్బు ఆమెను నరకయాతన పెడుతోంది. ఆపరేషన్ చేసే సమయం దగ్గరకు వచ్చింది. ఆమె పిల్లల్ని ఇంకా చూడనేలేదు.

బయటికి వెళ్లే దారిలో పెద్ద డాక్టరు తారసపడ్డాడు. హావ్ పరిస్థితిని గురించి విచారించా, తన రెండు చేతులను జేబులో పెట్టుకుని తిరిగి తీసి, కళ్లజోడు తీసి నన్ను ఎగాదిగా చూశాడు. నన్ను బాగా ఎరుగును. అయినా అలా చూడడం ఆయనకు అలవాటు. అలా చూసి, జేబు రుమాలుతీసి కళ్లజోడు అద్దాలు తుడుచుకుంటూ,

"అన్ని విషయాలు ఆలోచించాలి. ఆపరేషన్ మినహా మరో దారి లేదు. చాలా కష్టమైన, క్లిష్టమైన కేసు. ఈ విషయం రహస్యంగా నీకు చెబుతున్నా. క్షయరోగం బాగా ముదిరిపోయింది. కష్టాల వల్ల, ఎక్కువ శ్రమ వల్ల తొందరలోనే ఈ జబ్బు వచ్చింది. ఇటువంటి కేసులు ఇదివరకు చూశాం. ఇది ప్రమాదకరమైంది.

"క్షయగ్రంథి ఆపరేషన్ చేయాలంటే అనేక రక్తనాళాలు తెగకుండా చూసుకోవాలి. ఇది క్లిష్టమైనది, కష్టమైనది" కొంచెం సేపు ఆగి, నావంక చూసి, "నీకు ఆమె బంధువా? ఒకే ప్రాంతం నుండి వచ్చారు కదూ?" అని అడిగాడు.

అవునన్నట్లు తలూపాను.

"ఆదుర్దా పడటానికి కూడా కారణముంది. కానీ నా ఆందోళన అంతకంటే ఎక్కువైంది. వారం రోజులనుండి వాపుకు కేంద్రం ఎక్కడో తెలుసుకోటానికి ప్రయత్నిస్తున్నాను. పుస్తకాలు తిరగేశాను. సోవియట్ రష్యా, హంగేరీ దేశాల డాక్టర్లతో సంప్రదించాను"

తనలోతానే గొణుక్కోవడం ప్రారంభించాడు.

"ఆమె నాకు తెలుసు. మంచి కార్యకర్త. పూర్తి అర్థంలో తల్లికూడా"

తర్వాత నా భుజం తట్టి "ఆందోళన పడకు, ప్రమాదమేమీ జరగదు" అన్నాడు.

"మీ అందరి మీద నాకు నమ్మకం వుంది"

"ఆమెను చూడటానికి నిత్యం వస్తావా?"

"అవును"

"ఆపరేషన్ చేసే రోజున కూడా వస్తావా?"

"తప్పకుండా"

"మంచిది. రోగుల్ని చూడాలి. తర్వాత కలుద్దాం"

డాక్టరుకు గుడ్‌బై చెప్పి, తొందరగా వెళ్తున్న డాక్టరు వంక చూస్తూ నిలబడ్డాను. డాక్టర్ మాటలతో నాలో విశ్వాసం ఎక్కువైంది. ఒక వీరవనిత ప్రాణం కాపాడటానికి తన శక్తినంతా ఉపయోగిస్తున్నాడు. ఆయన ప్రయత్నం జయప్రదం కావాలనీ, ఆమెను రక్షిస్తాడనీ, ఆమె పిల్లలకు సుఖ జీవితం తెస్తాడనీ నాలో నేను అనుకున్నాను.

ఇంటికి వెళ్లేసరికి బాగా చీకటి పడింది. టేబుల్ ముందు కూర్చుని హావ్ జీవిత చరిత్ర ముసాయిదాను చదవటం ప్రారంభించాను. చదవడం పూర్తి అయిన తర్వాత ఆలోచనలో మునిగిపోయాను. అప్పుడు పదకొండు గంటలైంది. లేచి కిటికీ దగ్గరకెళ్లి నిలబడి పుస్తకం పేరు సంగతి ఆలోచించసాగాను. కానీ, సరైన పేరు తట్టలేదు. నాటకంలో చివరి అంకంలో చివరి సీను చూస్తున్నట్లుగా వుంది. నాటకం పూర్తి అయితే గానీ దాని అర్థం తెలిసేటట్లు లేదు. ఆ పేరు విషాదాన్ని సూచించేదయినా అవుతుంది, లేక అమిత సంతోషాన్ని కలిగించేదన్నా అవుతుంది. బయట వీధులు నిర్మానుష్యంగా వున్నాయి. తుఫానులో చిక్కుకున్న సముద్ర దృశ్యం ఆ చీకటిలో కనబడింది. అలలు ఘోష పెడుతున్నాయి. అంతా అల్లకల్లోలం.

అర్ధరాత్రి వరకు నా ఆలోచనలు సుడి తిరుగుతూనే వున్నాయి. హావ్ ఆమె పిల్లల జీవితంలో కళ్లముందు కదలాడుతోంది. బయట చీకటి మరింత దట్టంగా కమ్ముకుంటోంది.

మరునాటి ఉదయం నేను ఆస్పత్రికి వెళ్లే సరికి హావ్‌ను ఆపరేషన్ గదిలోకి తీసుకెళ్లారు. నర్సు నన్ను లోనికి పోనివ్వలేదు. వెళ్లనీయమని

పట్టుబట్టడం వృథా అని నాకు తెలుసు. కొంత సమాచారం సేకరిద్దామన్న వుద్దేశంతో హావ్ కు ఆపరేషన్ చేశారా? అని అడిగాను.

“ఇంకా లేదు. త్వరలో ప్రారంభిస్తారు. అంతకంటే నాకు తెలియదు. ఇప్పుడే మత్తు ఇచ్చి వుంటారు. లోనికి వెళ్లకూడదు” అని నెమ్మదిగా చెప్పింది నర్సు.

గుండెపై ఎవరో కొడుతున్నట్లుగా వుంది. ఆందోళనతో మనసు నిండి వుంది. ఆపరేషన్ గదిలో అటూ ఇటూ తిరుగుతున్న తెల్లని డ్రస్సు వేసుకున్నవారు కనిపిస్తున్నారు.

బహుశా డాక్టర్ అనుకుంటాను. ముందుకు వంగి చాలా సేపు నిలబడినట్లు వుంది.

మెట్లను ఆనుకుని వున్న నర్సు నావంక చూసి “చాలా ఆదుర్దాగా వున్నావు కదూ?” అని అడిగింది. నేను సమాధానం చెప్పలేదు.

“నీవే కాదు. నీకంటే నేను ఎక్కువ ఆందోళన పడుతున్నా. కానీ మన ఆందోళన డాక్టర్ ఆందోళనకు చాలదు. గత రెండు రాత్రిళ్ల హావ్ పరిస్థితి గమనించడానికి డాక్టరు రెండు మూడు గంటల వరకు మంచం పక్కనే వున్నాడు. గత రాత్రి మాత్రమే పెందలకాడ వెళ్లాడు. అదీ మరునాటి ఉదయం ఆపరేషన్ చేయడానికి వుషారుగా వుండాలని... నాకు మాత్రం నమ్మకం వుంది. నువ్వు కూడా నమ్ము...”

“ఏమిటి?”

‘ఆమె బతుకుతుంది! మూడు గంటల తర్వాత తిరిగిరా అన్నీ తెలుస్తాయి’

ఆస్పత్రి నుండి బయటికి వచ్చి బజార్లవెంట తిరగసాగాను. ఆందోళన నన్ను వెంటాడుతూనే వుంది. ఆమె చనిపోతే పిల్లలు దురదృష్టవంతులు. అందరికంటే పిల్లల పట్ల కనికరం చూపించవలసి వుంటుంది. ఇంక జంగ్ విషయంలో ఆమె జీవితంలో తిరిగి వసంతం తెచ్చేవాడు. ఇప్పుడు చాలా దూరంగా వున్నాడు. ఆమె పరిస్థితి పూర్తిగా అర్థం చేసుకున్న నేను బాధపడకుండా వుండలేను.

వీధుల్లో బండ్లు, మనుషులు తిరుగుతూనే వున్నారు. వాళ్లను గురించి పట్టించుకోవడం లేదు. నా మనస్సులో ఒక్కటే మెదలాడుతోంది. సంతోషంగా ముగుస్తుందో, లేక విచారంలో ముంచుతుందోననేదే నా ఆలోచన. ఆపరేషన్ జాగ్రత్తగా చేస్తున్న డాక్టర్, ఇతరులు నా కళ్లముందు కదులాడుతున్నారు. విశ్వాసం కలగటానికి, ఆశలు చిగురించడానికి ఆ రూపాల్ని పట్టుకోడానికి ప్రయత్నించాను.లక్ష్యం లేకుండా బజార్ల వెంట తిరుగుతూనే వున్నాను. సైరన్ మోగగానే తిండి విషయం గుర్తుకు వచ్చింది. కానీ ఇంటికి వెళ్లడానికి మనస్కరించలేదు. పార్కులోకి వెళ్లి రాతి బెంచిమీద కూర్చున్నాను. పార్కులో ఒక మూలగా కూర్చుని మాట్లాడుకుంటున్న ప్రేమికుల జంట మినహా ఎవరూ పార్కులో లేరు. అప్పుడప్పుడూ గడియారం వంక చూస్తున్నాను. ఇంకా ఇరవై నిమిషాలు గడవాలి. కానీ లేచి ఆస్పత్రికి బయలుదేరాను.

ఆపరేషన్ గదిముందు కొత్త నర్సు నిలబడి వుంది.

“ఇప్పుడు ఆపరేషన్ చేసిన రోగిని చూడాలి. ఆమె నా బంధువు”

నర్సు నావంక చూసి, వీలులేదన్నట్లు తలాడించింది. నన్ను లోనికి పోనీయలేదు సరికదా మాట్లాడనుకూడాలేదు. ఆమె అయిష్టతను గమనించనట్లుగా మెట్లు ఎక్కసాగాను. వెంటనే ఆమె నా చేయి పట్టుకుని ‘లోనికి వెళ్లడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు?’ అని దబాయించింది.

నేను విచారంతో వున్నట్లు గమనించి,

“ఆపరేషన్ అయిపోయింది. రోగి అపస్మారక స్థితిలో వుంది. ఫలితం ఏమిటో తెలియలేదు. రెండు గంటలైనా డాక్టర్ నన్ను లోనికి రానీయలేదు. నిబ్బరం చెడగొట్టుకోకు. ఇంకా కొంచెం సేపు ఆగు” అంది నెమ్మదిగా.

రెండు చేతులు పట్టుకుని నర్సుకు గుడ్‌బై చెప్పకుండా అక్కడి నుండి బయలుదేరాను. గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఆపరేషన్ గది నుండి వచ్చే వార్త నా గుండెల్లో పొడుస్తుందేమోనన్న భయం నన్ను ఆవరించింది. అక్కడ వుండే ధైర్యం లేకపోయింది. సరాసరి ఇంటికి వెళ్లాను. మెట్లు ఎక్కకముందే వంటవాడు నన్ను భోజనానికి రాలేదేమిటి? ఇప్పుడు పెట్టనా? అని అడిగాడు.

“వద్దు. ఆకలిగా లేదు” అని చెప్పి తిరిగి ఆస్పత్రికి బయలుదేరాను.

ఈ సారి నేను వెళ్లేటప్పటికి ఆపరేషన్ గది ముందు నర్సు లేదు. తలుపులు తెరిచివున్నాయి. గదంతా ప్రశాంతంగా వుంది. ఎవరూ అక్కడ లేరు. ఆపరేషన్ చేసే తెల్లబట్ట ఖాళీగా వుంది. భీతితో నా శరీరం కంపించింది. చెమటలు పోశాయి. శక్తిని కూడ దీసుకుని డ్యూటీలో వున్న నర్సు దగ్గరకు పరుగెత్తాడు. ఆమె ఎక్కడా కనపడలేదు. ఇంక లాభంలేదనుకుని సరాసరి డాక్టర్ దగ్గరకు వెళ్లి తలుపుతట్టాను.

“లోనికి రా” అన్న మాట వినిపించింది.

తలుపు నెట్టుకుని లోనికి వెళ్లినప్పుడు డాక్టర్ నన్ను చూసి నవ్వాడు. కాఫీ కలుపుకుంటూ నిశ్శబ్దంగా కూర్చున్నాడు. ఆ పరిస్థితిని చూసి నాలో సంతోషం గంతులేసింది. డాక్టర్ ఏమీ మాట్లాడకపోయినా పరిస్థితి అర్థమయింది. హఠాత్తుగా కళ్లంట వేడిసెగలు వచ్చాయి. డాక్టర్ లేచి నా చెయ్యి పట్టుకున్నాడు. కన్నీళ్లు కనపడకుండా వుండడానికి అతని చెయ్యి గట్టిగా నొక్కాను.

“ఇప్పుడు కొంత ఊపిరి పీల్చుకోవచ్చు” అన్నాడు.

ఉద్రేకం, సంతోషం అతని మాటల్లో స్పష్టంగా కనపడుతోంది. ఆయనను కౌగలించుకుని అభినందనలు చెప్పాలని నాలో కోర్కె జనించింది. ఆయన నా చెయ్యి వదిలి పెట్టలేదు.

శాంతి రోజుల్లో మేం జీవిస్తున్నాం. చావుకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇప్పుడు జయం సాధించాలి. ఉద్రేకం పొంగుతున్న ఆ సమయంలో హావ్ గతచరిత్ర నా మనోఫలకం మీదకొచ్చింది.

దూరంగా అలల శబ్దం వినపడుతోంది. నా జన్మస్థలం నుండి వచ్చిన ఆమె భవిష్యత్ జీవితం ఎంత అందంగా వుంటుందో, ఆలోచిస్తున్నాను. జంగ్ పట్ల ఆమె ప్రేమ సంగతి ఏమిటి? వేసవి సెలవలకు ఇంటికి వస్తున్న పిల్లలిద్దరూ తిరిగి తమ తల్లిని కలుసుకుంటారు. వాళ్లు ఎంతో సంతోషంగా వుంటారు. ఇకముందు ఆమె నిజమైన గొప్ప జీవితం నవమార్గాన సాగిపోతుంది. మిట్ట మధ్యాహ్నం సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ప్రతిదీ సూర్యరశ్మిలో స్నానం చేస్తున్నట్లుగా వుంది. ఈ సూర్యరశ్మి, వేసవి కాలపు మొదటి రోజు సంతోషంతో పాటు నా హృదయంలో కూడా ప్రకాశిస్తోంది.

(సమాప్తం)

పచ్చని చిలుకలు తోడుంటే...



రామచిలుకలు కనిపిస్తే చాలు పిల్లలు ఎగిరి గంతేస్తారు. కేరింతలు కొడుతూ వాటికేసి చూస్తూ ఉండిపోతారు. అవి చేతికి దొరికితే ఎంత బాగుణ్ణు అనుకుంటారు. వీలైతే వాటిని పెంచుకోవాలని కూడా అనుకుంటారు. తమ చిలుకపలుకులతో అవి పిల్లలనే కాదు పెద్దలనూ ఆకర్షిస్తాయి. పిల్లలెవరైనా ముద్దు ముద్దు మాటలతో తమను ఆకర్షిస్తే అచ్చం చిలకలా మాట్లాడుతోంది, చిలకపలుకులు పలుకుతోంది అని అందుకే అంటారు. అంటే చిలుక మాటలు అంత ముద్దుగా ఉంటాయనమాట. పక్షుల్లో ఎక్కువగా అందరూ ఇష్టపడేవి రామచిలుకలే! ఆ చిలుక విశేషాలు ...

రామచిలుక ఆకుపచ్చని శరీరవర్ణంతో అక్కడక్కడా పసుపు పచ్చని ఛాయతో మెరుస్తూ ఉంటుంది. వంపు తిరిగిన ఎర్రని ముక్కుతో ఎంతగానో ఆకర్షిస్తుంది. మనం ఏదైనా మాట్లాడితే దాన్ని తిరిగి పలకడానికి ప్రయత్నించే దాని వచ్చీ రాని మాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. పెంపుడు పక్షిగా రామచిలుకదే అగ్రస్థానం. వచ్చీరాని మాటలతో మురిపించే రామచిలుకను మనవారు ఎక్కువగా పెంచుకుంటారు.

ఒక రామచిలుకను పెంచుకుని దానికి మాట్లాడ్డం నేర్పుతుంది. అది రామరామ అంటుంటే తెగ మురిసిపోతుంది ఆ రామ భక్తురాలు. చిలుకలే సూత్రధారులుగా కథలను నడపడం మన కావ్యాల్లో మామూలే. రాజనీతి వంటి గంభీరమైన విషయాలను, అతి సూక్ష్మమైన ధర్మశాస్త్రం మొదలైన వాటిని అరటిపండు వలిచి నోటికందించే విధంగా పిట్టకథల రూపంలో చిన్న పిల్లలకు కూడా అర్థమయ్యే రీతిలో వివరించే గాథావళులు మన దేశంలోనే కాదు విదేశాలలోని సాహిత్యంలో కూడా ఉన్నారు.

నలదమయంతులను కలవడానికి వ్యాసుడంతటివాడికి ఓ హంసను సాయం కోరాల్సి వచ్చింది. శ్రీనాథుడు ఆ హంసకే మరింత గడుసుదనాన్ని మప్పి ఓ మహావ్యక్తిగా రూపొందిస్తాడు. హంస వింశతి అనేది హంస నడిపే కావ్యం. అలాగే శుకసప్తతిలో ఓ చిలుకకు తన ముద్దు ముద్దు మాటలతో నీతికథలను వినిపించి ఓ అమాయకురాలు తప్పటడుగు వేయకుండా కాపాడుతుంది. మనుషుల కంఠస్వరాలను ఎంత చక్కగా అనుకరించగలవో తెలియజేసే ఉదంతం కళాపూర్ణోదయ కావ్యంలో ఉంది. చిలుకల గురించి ఉన్న ఈ ఉదంతాలను బట్టి వాటికి ఎంత ప్రాముఖ్యత ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.

చిలుకల్లో అనేక రకాల జాతులున్నాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ముఖ్యంగా మనదేశంలో కనిపించే 'క్రామర్ పార్‌కీట్" అనేవి రామచిలుకల జాతికి చెందినవి. ఇవి 40 సెంటీమీటర్ల పొడవుతో మరీ చిన్నవిగా లేదా పెద్దవిగా కాకుండా మధ్యస్థంగా ఉంటాయి. ముదురు హరితవర్ణంతో, పసుపు వర్ణం ఛాయతో, దృఢమైన రెక్కలతో ధగధగ.మెరుస్తూ ఉంటాయి. ఇక ముక్కు చక్కని వంపుతో బలిష్టంగా ఉంటుంది. మెడ కింద నల్లని చార ఆకర్షణీయంగా ఉంటుంది.

ఇవి చక్కగా మాట్లాడగలవనే అపోహతో పూర్వం వీటిని వలలు వేసి మరీ పట్టుకునేవారు. అలా పట్టినవాటిని యూరప్ దేశాలకు తరలించేవారు. చిలుకలు మనుషులను కొద్దిగా అనుకరించి మాట్లాడ్డానికి ప్రయత్నిస్తాయి. కానీ వారనుకున్నట్లు అంత ధారాళంగా మాట్లాడలేవు. ఇది తెలిసి వారు కూడా చిలుకలను ఎక్కువగా పట్టుకోవడం మానేశారు.

చిలుకలు దట్టమైన అడవుల్లో గుంపులు గుంపులుగా జీవిస్తాయి. ఇవి జనావాసాల్లో కూడా జీవించడానికి భయపడవు. గ్రామ చివర్లలో, ఆలయాల్లోని చెట్లమీద ఎక్కువగా గూళ్లు పెట్టుకుని నివసిస్తూ ఉంటాయి. చిలుకలు ఒకసారి 4 నుండి 6 గుడ్లు పెడతాయి. మనుషులు పెంచుకోవడానికి ఈ చిలుకలే అనువైనవి.

వీటిని కొన్నేళ్లు పెంచుకున్న తర్వాత తమ యజమానులతో గాఢమైన అనుబంధాన్ని ఏర్పరచుకుంటాయి. ఇక అప్పుడు పంజరంలో పెట్టకపోయినా అవి ఆ ఇంటిని వదిలి వెళ్లవు. స్వతహాగా తెలివైన ఈ పక్షులకు కొన్ని ట్రిక్కులు, మాటలూ నేర్పవచ్చు. ఆ విధంగానే చిలుకజ్యోతిష్కులకు అవి అండదండగా ఉండి వారు చెప్పిన అట్టముక్కను ముక్కుతో పట్టుకుని పంజరంలోనుంచి బయట పెడతాయి. అంతే కాదు రోడ్డు పక్కన గారడీలు చేసేవాళ్లు, సర్కస్ చేసేవాళ్లు కూడా వీటికి చిన్న చిన్న ఫీట్లు నేర్పించి పొట్టపోసుకుంటారు. మనుషులతో స్నేహంగా ఉంటూ మరో పక్క ఉపాధినీ కలిగిస్తున్నాయి ఈ రామచిలుకలు.

దక్షిణాసియాలో ఇవి ఎక్కువగా ఎరుపురంగు ప్రదేశాల్లో నివసిస్తాయి. వీటి సాధారణ నామం క్రామర్ పారకీట్. శాస్త్రీయ నామం సిటాక్యులా క్రామేరి.

★

మాధ్యమా


రాతిశిఖర ముఖద్వారం

అక్కడ అన్ని రకాల వాతావరణం ఉంటుంది. ఒక్క రోజులోనే ఉష్ణ మండల ప్రాంతం నుంచి అతి చల్లని ప్రదేశానికి, అక్కడి నుంచి పూర్తిగా పొడి వాతావరణంలోకి ప్రయాణించవచ్చు. అతి ప్రాచీన పెయింటింగులు, భిత్తి చిత్రాలు, నాటి అగడ్తలు, బురుజులు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి. ఎటు చూసినా తామర పూల కొలనులు, ద్వీపాలు, వివిధ రకాల పార్కులతో ఆకట్టుకునే ఆ ప్రదేశం సైజీరియా. సైజీరియా ఆసియాలో మొదటి మిలీనియంలో పూర్వసంస్కృతి పదిలంగా ఉన్న నగరం. ఇది భారతదేశానికి అతి దగ్గరగా ఉన్న శ్రీలంకలోని సరన్‌దిప్ ద్వీపంలో ఉంది. ఇది భారతీయులను ఆహ్వానిస్తోంది. రాజ్య సంప్రదాయం, సర్వ సమభావం గల శ్రీలంక భారత పర్యాటకులను సమ్మోహింపజేస్తుంది.

ఆహ్వానిస్తున్న సైజీరియా


అద్దాల గోడ

కస్యప అనే రాజు సైజీరియా లేదా సింహరాతి నగరాన్ని స్థాపించారు. ఆయన ఈ రాజ్యాన్ని 477 నుండి 495 ఏడి మధ్య కాలంలో పరిపాలించారు. ఈ రాతి శిఖరం ఎత్తు 180 మీటర్లు (600 అడుగులు) ఉంటుంది. ఈ రాతి పైభాగాన రాజభవనం నిర్మించుకున్నారు. దీనిలో ఉపరి జలాశయాన్ని కూడా చెక్కించారు. దానిలో ఇప్పటికీ నీరుండడం ఆశ్చర్యం. ఈ రాయి చుట్టూ అడవి ఉంటుంది. అది పెవిలియన్ గ్రౌండ్లకు, తోటలకు, నీటి గుంటలకు నిలయం.

ఆ రాయి పైభాగానికి చేరుకోవడానికి 1500 మెట్లు ఉంటాయి. అగడ్తలు, బురుజులు, అద్భుతంగా తీర్చిదిద్దిన నీటి గార్డెన్‌లు వరుసగా ఈ రాయికిరువైపులా ఉన్నాయి. శిఖరానికి ముందు మెట్ల దగ్గర రెండు సింహ పంజాలు చెక్కి ఉన్నాయి. సైజీరియా ముఖ్యమైన అంశాలలో ఒకటేంటంటే ముందుకు వంగిన రాయి కింది భాగం నుండి పైకి భిత్తి చిత్రాలు పెయింట్ చేసి ఉంటాయి. ప్రాచీన రాతలకు స్ఫూర్తినిచ్చిన అందమైన వర్ణనలు, కన్యల అందాలు మనమిప్పటికీ అక్కడ చూడొచ్చు. 500 పెయింటింగులతో అక్కడ ఒక పెద్ద ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. కానీ అందులో 23 పెయింటింగులు మాత్రమే మిగిలాయి.

అద్దాల గోడ

ఇది 5వ శతాబ్దంలోనిదైనా నేటికీ దాని అసలు రూపం చెక్కు చెదరకుండా కాపాడగలిగారు. రాయి అడుగు నుంచి ఇటుకలతో నిర్మించి, దానికి బాగా మెరుగు పెట్టడంతో ఆ పేరు వచ్చింది. దాని పక్కనుంచి నడుస్తుంటే రాజు ప్రతిబింబం కనబడేదట. ఈ గోడను పింగాణి వంటి పదార్థంతో చేశారు. పర్యాటకులు దీని మీద పిచ్చి రాతలు రాయడంతో ప్రస్తుతానికి దాన్ని మూసేశారు.

డంబుల్లా

సైజీరియా కోటకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న డంబుల్లా మరో ముఖ్యమైన ప్రదేశం. దాన్ని యునెస్కో పురాతన ప్రదేశంగా ప్రకటించింది. 80 గుహలతో ఎంతో అందమైన వాతావరణంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన ప్రదేశం అది. దీన్ని వలగంబ రాజు మొదటి శతాబ్దంలో నిర్మించారు. అప్పటి నుంచి అక్కడ ఉన్న



శిల్పాలకు, పెయింటింగులకు మార్పులు చేర్పులు చేస్తూనే ఉన్నారు.

ఐదు దేవాలయాలు గల సముదాయంలో పూర్వ క్రైస్తవుల రాతి చిహ్నాలు, 150 బుద్ధుని విగ్రహాలు (15 మీటర్ల బుద్ధ విగ్రహంతో సహా), గోడల మీద, పైకప్పుల మీద వివిధ రంగుల్లో వేసిన భిత్తి చిత్రాలు గల ఈ ప్రదేశం ప్రపంచంలోనే అతి పురాతన పెయింటింగులు గల ప్రదేశంగా పేరు పొందింది.

వివిధ గార్డెన్స్

సైజీరియాలో 3 ముఖ్యమైన గార్డెన్లున్నాయి. మొదటిది ద్వీపంలా చుట్టూ నీళ్లుంటాయి. ఇది ముఖ్య సరిహద్దును కలుపుతూ ఉంటుంది. దీనికి నాలుగు కాలిబాటలుంటాయి. ప్రతి కాలిబాట దగ్గర ఒక గేటేవే ఉంటుంది. అతి ప్రాచీన గార్డెన్‌గా చెప్పుకునే చార్‌భాగ్ నమూనాలో దీన్ని నిర్మించారు. అయితే చార్‌భాగ్ ఇప్పటికీ ఉంది.

దారికిరువైపులా రెండు పొడవైన, లోతైన నీటి కొలనులు ఉన్న గార్డెన్ రెండవది. లోతులేని వంకరటింకరగా ఉన్న రెండు కాలవల నుంచి ఆ కొలనుల్లోకి నీరు ఉరకలు వేస్తూ చేరుతుంది. సున్నపురాతితో చేసిన గుండ్రటి ఫౌంటెయిన్లు ముచ్చట గొలుపుతాయి. ఈ ఫౌంటెయిన్లకు నీరు భూగర్భ కాలువల ద్వారా సరఫరా అవుతాయి. అవి ఇప్పటికీ పనిచేయడం ఆశ్చర్యచకితులను చేస్తుంది. అయితే ఇప్పుడు వర్షాకాలంలో మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ గార్డెన్‌కు ఇరువైపులా రెండు పెద్ద ద్వీపాలు ఉన్నాయి. ఈ ద్వీపాల్లో వేసవి విడుదులను ఏర్పాటు చేస్తారు. ఉత్తరానికి, దక్షిణానికి మరో రెండు ద్వీపాలున్నాయి. ఈ ద్వీపాలు మొదటి గార్డెన్‌లో ఉన్న ద్వీపాన్ని పోలి ఉంటాయి. మూడవది మిగతా రెంటికన్నా ఉన్నత స్థాయిలో ఉంటుంది. ఈ పార్కులో 8 పలకలుగా ఉన్న పెద్ద కొలను ఉంటుంది. దానికి ఈశాన్య మూలన ఒక వేదిక కూడా ఉంటుంది. ఈ నీటి గార్డెన్లన్నీ పశ్చిమాన గల బాహ్య అగడ్తను కలుపుతుంటాయి. సైజీరియాకు దక్షిణాన ఒక కృత్రిమ సరస్సు కూడా ఉంటుంది.

బుల్డర్స్ గార్డెన్

ఈ పార్కులో పెద్ద పెద్ద బండరాళ్లుంటాయి. వాటిని కలుపుతూ దార్లుంటాయి. వాటిపైన భవనాలు, పెవిలియన్లు నిర్మించారు. ఈ గార్డెన్‌లో రాజును చూసేందుకు అప్పట్లో ప్రేక్షకుల గదిని నిర్మించుకున్నారు. అందులో 5 మీటర్ల పొడవుగల గ్రానైట్ సింహాసనం కూడా ఉంది. అక్కడ ఉన్న పెద్ద రాతిపై ఆ సింహాసనాన్ని చెక్కారు. ఇక్కడ గమనించదగిన మరో విషయం ఒక పెద్ద రాయి మీద ఉపరి జలాశయాన్ని చెక్కారు. ఆ రాతిని జలాశయ రాయి అంటారు.

టెర్రాస్డ్ గార్డెన్

సైజీరియా రాయి పక్కనే సహజమైన కొండలతో ఈ పార్కును నిర్మించారు. ఈ పార్కులోని టెర్రాస్‌లు ఒకదాని కంటే మరోటి ఎత్తులో ఉంటాయి. అవి బుల్డర్స్ గార్డెన్, సింహరాతి మెట్లను కలుపుతాయి. ఆ రెంటినీ కలిపే దారి సున్నపురాతితో కట్టి ఉంటుంది.

సైజీరియా కొలంబో నుంచి 183 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడి నుంచి రైలు లేదా బస్సు ద్వారా సైజీరియాకు చేరుకోవచ్చు. రాత్రి కొలంబోలో బస చేసి తెల్లారుజామున సైజీరియాకు బయలుదేరడం మంచిది.

ఏది కొన్నా బేరమాడడం మాత్రం మర్చిపోకండి. అక్కడ మాస్కులు బాగా ఉంటాయి.

సైజీరియా రాయి వెనుక ఉన్న సైజీరియా గ్రామంలోని హోటల్ పర్యాటకులు బస చేయడానికి అణువైన ప్రదేశం. 26 ఎకరాల విశాల ప్రదేశంలో ఈ హోటల్ ఉంటుంది. అక్కడ ఎక్కడ చూసినా విశాలమైన తోటలు, తామర కొలనులు...రోజంతా అలసిపోయినవారికి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. మీ అభిరుచిని హోటల్ ట్రావెల్ డెస్కుకు తెలిపితే వారే దానికి అనుగుణంగా చారిత్రక, ప్రకృతి, సాహస సంబంధమైన ప్రదేశాలకు తీసుకెళ్తారు.

శ్రీలంక ఒక రూపాయి భారతదేశంలో 2.60 రూపాయలకు సమానం. అక్కడికి వెళ్లినవారు స్థానిక సిమ్‌కార్డులను ఉపయోగించడం వల్ల కొంచెం ఖర్చు తగ్గుతుంది.

★





భిత్తి చిత్రాలు



దంబుల్లా



టెర్రాస్ గార్డెన్



సెల్ పాట్లు... ఫీట్లు...

'బూచాడమ్మ బూచాడు బుల్లిపెట్టెలో వున్నాడు. కళ్లకెపుడు కనపడడు కబురులెన్నో చెబుతాడు' అంటూ 60వ దశకంలో టెలిఫోన్ చరిత్రను చెబుతూ ఓ సినీ కవి పాట రాశాడు. సాంకేతికంగా వచ్చిన అనూహ్యమైన మార్పులతో నేడు 3జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. అంతే! బుల్లిపెట్టెలు మాయా దర్పణాలుగా మారిపోయాయి. 'నా ఎదుట నీవు.. నీ ఎదుట నేను' అన్నట్లుగా హావభావాలను వ్యక్తపరుస్తూ మాట్లాడుకునే రోజులొచ్చేశాయి. ఎక్కడ ఎవరి చేతిలో చూసినా సెల్ ఫోన్ తప్పనిసరిగా కనిపిస్తుంది. రోడ్డుమీద వెళ్లేప్పుడు ఒక్కసారి నలుదిక్కులా పరిశీలిస్తే ఈవిషయం మనకు బోధపడుతుంది. ఎంత దూరంలో వున్నవారితోనైనా సులభంగా మాట్లాడగలిగే అవకాశం వున్న ఒకే ఒక్క సాధనం సెల్. అయితే దాని వల్ల మనం పడే పాట్లు... చేసే ఫీట్లు అన్నీ ఇన్నీ కావు. అదే ఈ వారం అట్టమీది కథ.

నేడు బుల్లిపెట్టెలు పోయి అగ్గిపెట్టెలు, స్లిమ్‌పెట్టెలుగా సెల్‌ఫోన్లు మనిషి జీవితంలో ఓ భాగమైపోయాయి. కాదు కాదు అవయవమైపోయాయి. ఏమీలేకపోయినా పర్వాలేదు కానీ సెల్ లేకపోతే జీవితం మాహాబోరుగా వుంటుందని చాలామంది భావిస్తున్నారు. ఈ సాంకేతిక మార్పువల్ల క్షణాల్లో వార్తలు గాలిలో కలిసిపోయి చెవులకు అందేస్తున్నాయి. దానికోసం చాలా కంపెనీలు పోటీపడి వందలాది మోడల్స్‌లో సెల్‌పెట్టెలను మార్కెట్లోకి దింపేస్తున్నాయి. నేటి మోడల్స్ రేపటి వినియోగదారులను సంతృప్తి పరచలేకపోతున్నాయి.

సెల్ వుంటే సరిపోదు. అది ఉపయోగపడాలంటే వివిధ ఆఫర్లు అందించే సిమ్ కార్డులు, రీచార్జ్ కూపన్లు కావాలి. దానికీ నేడు మార్కెట్లో తక్కువేమీ లేదు. అరక్షణానికో ఆఫర్ మార్కెట్లోకి దూసుకురావడంతో ఒక్కో వినియోగదారుడు ఐదారు సిమ్‌కార్డులతో కాలక్షేపం చేస్తున్నాడు. ఆఖరికి 'యూజ్ అండ్ త్రో' సిమ్స్ కూడా వచ్చేశాయి. కూరగాయల మార్కెట్లోకి వెళ్లి ప్రతీది ఒకే కొలత ప్రకారం కొనుక్కున్నట్టు నేడు సెల్ వినియోగదారులు ప్రతి రీచార్జ్ కూపన్లను ఆఫర్లు అడిగి కొనుగోలు చేయడం అలవాటు చేసుకున్నారు.

సరదా ఖర్చుగా...

ఒకప్పుడు అత్యవసరానికి, వ్యాపారానికి వుపయోగించిన ఫోన్‌ను ఇప్పుడు సరదాకి, టైం పాస్‌కి వాడుతున్నారు. తిండి తిన్నా తినకపోయినా బుల్లిపెట్టె బొజ్జ నింపకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. దారిద్ర్యరేఖ దిగువ నుండి ధనరేఖ ఎగువ వరకు వున్న వారిని బంధించగలిగే మంత్రాలపెట్టె సెల్‌ఫోన్.

పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ప్రేమికుల రోజులు... ఇలా కుప్పలు తెప్పలుగా తన్నుకువచ్చే రోజుల కోసం ఎస్ఎంఎస్‌లు పంపాలని, ఛానళ్లవారు నిర్వహించే కాంటెస్ట్‌లలో గిఫ్టులు కొట్టేయాలని కొంతమంది ఖర్చు చేస్తుంటే, మరికొంతమంది అనర్గళంగా ఎదుటివారితో పప్పులో ఉప్పు దగ్గరనుండి తప్పులో కాలేయడం వరకు జరిగిన సంగతులను వివరించడంలో బోలెడంత ఖర్చు చేస్తున్నారు. సెల్‌ఫోన్ కబుర్లలో నూటికి తొంభై శాతం వ్యర్థమైనవే. సెల్‌ఫోన్ కోసం ఖర్చు చేసేవారిలో



90 శాతం దిగువవర్గం వారుంటే, 60 శాతం మధ్య తరగతి వారు, 20 శాతం ఎగువ తరగతివారు వుండడం విశేషం!

ఆఫర్ల ప్రవాహంలో కొట్టుకుపోతూ ప్రతివ్యక్తి సగటున రోజుకు 20 నుండి 30 రూపాయలు పైబడి ఖర్చు చేయడం కనపడకుండా జరిగిపోతుంది. బూచాడు ఇంత దోచుకుపోతున్నా మార్కెట్లోకి వస్తున్న కొత్త మోడళ్ళు, ఆఫర్లకోసం సగటు జీవులే ఎక్కువగా పోటీ పడుతున్నారు. అందుకే అన్ని కంపెనీలు కోట్లు కుమ్మరించి తమ ఉత్పత్తులు ఆఫర్లకు సంబంధించిన ప్రకటనలు ఇచ్చి బుట్టలో పడేస్తున్నాయి. సెల్‌ఫోన్ మనిషిలో ఒక భాగమైతే సరదా ఖర్చు దాని జీవనానికి అవసరమయ్యే ఆక్సిజన్‌గా మారింది. సెల్‌ఫోన్‌ను ఎక్కువగా ఇష్టపడుతూ ఉపయోగించేవారు సగటు మనుషులు కావడం కంపెనీలకు కల్పవృక్షమైంది.

ఈనాడు యువత సెల్‌ఫోన్ సెట్లను వినియోగించడంలో ముందుండడమే కాకుండా ఖరీదైన పీస్‌లకు కొనుగోలు చేస్తూ నెలకు వేలాది రూపాయలను రీచార్జ్‌ల రూపంలో ఖర్చు చేసేస్తోంది. యువతను ఆకట్టుకోవడంలో కంపెనీలు నూటికి నూరు శాతం సక్సెస్ అవుతున్నాయి.

దూరమవుతున్న మానవ సంబంధాలు...

'హలో' అన్న పిలుపు ఒక్కటే నేడు అనుబంధంగా మారిపోయింది. నేడు మనుషులు ఎంత దూరమైపోతున్నా బాధపడడం లేదు. 'కనీసం ఒక్క సారైనా ఫోన్ చేయలేకపోయావే' అని ప్రశ్నిస్తున్నారు. విస్తరించిన సెల్ అనుబంధం వల్ల ఉన్న కుటుంబ బంధాలు తెగిపోయి (తగ్గిపోయి) 'హలో!' బంధాలు ఎక్కువగా పెరిగి పోతున్నాయి. దాంతో సంపాదన మూరెడు రీచార్జ్ బారెడుగా మారిపోయింది.

గతంలో దూరమైన కుటుంబ బంధాలను పెనవేసుకోవాలని ఫోన్‌కాల్ కోసం తపించేవారు. నేడు కృత్రిమ బంధాలను ఆకట్టుకోవాని సెల్ ఫోన్లకు అతుక్కుపోతున్నారు. శుభమైనా, అశుభమైనా సెల్ పిలుపులతోనే సరిపెట్టేస్తున్నారు. వాటికి హాజరు కానివారు కూడా అదే సెల్‌ఫోన్‌తో జవాబులిచ్చేస్తున్నారు. కనీసం ముఖముఖాలు చూసుకోకుండా జరిగే సంభాషణలకు 3జి కొంత ఫుల్‌స్టాప్ పెట్టనుంది.

నిజంగా ఎదురెదురు పడినా, ఒకే ఇంట్లో కలిసి వున్నా ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం కంటే అపరిచితులతో సెల్ సంభాషణలు చేయడమే ఎక్కువగా జరుగుతోంది. మానవ సంబంధాలను దూరం చేయడంలో సెల్ నిజంగానే పెద్ద హెల్ (నరకం) సృష్టిస్తోంది. సెల్ మనుషుల్లో ఎప్పటికప్పుడు కొత్త బంధాలను సృష్టిస్తూ పాత అనుబంధాలను, ఆత్మీయతలను, స్నేహాలను మరుగున పడేలా చేస్తుంది.

రీచార్జ్ హస్క్

రీచార్జ్ అయిన మొత్తాలను వారంలో వాడేసే పద్ధతి అమలులోకి రావడంతో రీ చార్జ్ చేసుకున్న పాపానికి ఎవరో ఒకరితో హస్కు కొట్టాల్సిందే! ఈ రకంగా ధనప్రవాహాన్ని కంపెనీలు తమ బ్యారేజీల్లో నింపుకుంటున్నాయి. ఎవరికి వారే ఆ.. ఎంత? అనుకుంటూనే ఖర్చు చేయడం (మాటలకు) ఫ్యాషనైపోయింది. అభివృద్ధి చెందుతున్న భారత్‌లోనే దాదాపు 80 కోట్ల మంది సెల్ వినియోగదారులున్నారంటేనే సెల్ ప్రభావం ఏమిటో అర్థమౌతోంది.

మెసేజ్ కార్డ్

దీన్ని ఏ క్షణంలో మార్కెట్లోకి దించారోగానీ ... కుర్రకారు బాగా ఉపయోగిస్తోంది. మెసేజ్ కార్డులు 22 రూపాయల దగ్గరనుంచి అందుబాటులో వున్నాయి. ఈ కార్డు వేయిస్తే 2020 మెసేజ్‌లు మనం పంపొచ్చు. అదీ వారంలోగానే. దాంతో ఎవరో ఒకరికి ఏదో ఒక మెసేజ్ వేస్తూ... చూస్తూ... యువత బిజీగా వుంటోంది.

అబద్ధాలు పెరిగిపోతున్నాయ్

సెల్ ప్రపంచంలో తప్పించుకు తిరిగే నైజం పెరిగిపోవడం వల్ల మనుషుల్లో అతికినట్టు చెప్పే అబద్ధాల సంఖ్య గణనీయంగా పెరిగిపోతోంది. ఎక్కువ శాతం కాల్ లిఫ్ట్ చేసిన వెంటనే అబద్ధంతోనే మాట్లాడడం ప్రారంభిస్తున్నారు. తప్పించుకునే మార్గంలో మాట్లాడుతూ కొన్ని సమయాల్లో ఎదుటివారికి దొరికిపోతున్నారు. ఈరకమైన తత్వం అలవాటు పడిన మనుషుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో నిజం చెప్పిన సందర్భాలు కూడా అబద్ధాలుగా కనిపిస్తున్నాయి. సెల్‌లో అబద్ధాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం ఎదుటివారికిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి తగిన సమయం లేకపోవడమే. కాకపోతే అందుకు కారణం కూడా ఆ సెల్‌ఫోనే.

అభద్రతాభావం

సెల్‌ఫోన్‌లో జరిగే సంభాషణ వల్ల ఎదుటివారిని అంచనావేసే శక్తిలో అనేక తేడాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల మోసం, భయం వంటి అభద్రతాభావానికి లోనవుతున్నారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్‌చేసి మాట్లాడడం వల్ల జరిగే హాని కూడా ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా యువత చేతుల్లో సెల్ ఆయుధం వారిని ఎక్కువగా చెడు మార్గాలవైపు పయనించేలా చేసిన సంఘటనలూ వున్నాయి. ప్రేమలు, అపరిచిత పరిచయాలు, సంఘవిద్రోహ చర్యలు జరిగేలా యువత ప్రేరేపితమౌతున్న సందర్భాలూ వున్నాయి. బెదిరింపు కాల్స్ వల్ల పెద్దవారు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళలు రకరకాలుగా వేధింపులకు గురవుతున్నారు. అయినా కూడా స్టేటస్ సింబల్‌గా భావించబడే సెల్‌ని వదిలిపెట్టడానికి ఎవరూ ఇష్టపడడంలేదు. ఆఖరికి సెల్‌ఫోన్ నకిలీ సెట్‌వల్ల వచ్చే ప్రమాదాలు కూడా ఇటీవల ఎక్కువగా ప్రజలను అభద్రతాభావంలో పడేస్తున్నాయి. 3జి సేవలతో అభద్రతాభావం కొంతవరకైనా తగ్గవచ్చని భావిస్తున్నారు.

సెల్‌ఫోన్ జబ్బులు....

సెల్‌ఫోన్‌వల్ల సంభవించే జబ్బుల గురించి పరిశోధనలు నెత్తినోరు బాదుకున్నా వాటిని వినిపించుకునే వారే కరవయ్యారు. ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని మాట్లాడే మహానుభావులు కూడా కోకొల్లలుగా వున్నారు. కొందరిలో అయితే సెల్‌ఫోన్ ఇయర్‌పాడ్స్ చెవి పోగులా అతుక్కుపోయి వుంటాయి. సెల్‌ఫోన్ అతిగా మాట్లాడడం వల్ల కష్టనష్టాలను బేరీజు వేసే దశలో జనం లేకపోవడం శోచనీయం.

గుండెవైపు వున్న పాకెట్లో సెల్ వుంటే దానికి వచ్చే తరంగాల వల్ల గుండెకు ప్రమాదం ఏర్పడవచ్చని చెప్పారు. పురుషులు ప్యాంట్ ప్యాకెట్లో పెట్టుకుంటే వృషణాలు దెబ్బతిని సంతానోత్పత్తికే ఎసరువచ్చే ప్రమాదం వుందని హెచ్చరిస్తున్నారు. స్త్రీలు మెడలో వేలాడదీసుకోవడం వల్ల గుండెకు, వక్షోజాలకు హాని కల్గవచ్చని చెప్తున్నారు.

అతిగా మాట్లాడ్డంవల్ల బ్రెయిన్ ఎఫెక్టు కావచ్చని, మెమరీతో పాటు బ్రెయిన్ డామేజి జరుగుతుందని తెలిసినా సెల్ సోది కంట్రోల్ కావడం లేదు. చెవికి దగ్గరగా పెట్టుకుని అతిగా మాట్లాడడం వల్ల చెవికి సెల్‌కి మధ్య వుండే రేడియో తరంగాల వల్ల కురుపులు, దురద ఏర్పడి ఇన్‌ఫెక్షన్ రావచ్చని డాక్టర్లు చెప్తున్నారు. చర్మంపై వచ్చే సెల్ జబ్బులకు ఆల్రెడీ వైద్యశాస్త్రం 'మొబైల్ డెర్మటాలజీ' అనే పేరును ఖరారు చేసింది.

సెల్ ఫోన్ వల్ల అనుమానపు జబ్బు కలిగి అస్తమానం మెనూ చూసుకోవడం, కాల్ వచ్చినట్లు ఫీలవడం, ఎస్ఎంఎస్‌లను తిరిగి చూసుకోవడం, అనవసరంగా మిస్డ్‌కాల్స్ ఇవ్వడం, బ్యాలెన్స్‌ని చెక్ చేసుకోవడం అలవాటై పోతుంది. ఎదుటివారిని ఇంప్రెస్ చేయడానికి సెల్ ఆప్షన్స్‌ని అప్లై చేయడం, గేమ్స్ ఆడడం చేస్తూవుంటారు. తమ మెమరీ కార్డ్ స్టేటస్, తమసెల్ సెట్ స్టేటస్‌ని పదిమందీ గమనించాలని వివిధ రకాల ఆప్షన్లతో వికృతమైన 'హలో ట్యూన్స్'తో ఎదుటివారి ఫోన్‌కాల్ లిఫ్ట్ చేయకుండా ఇబ్బంది పెడుతుంటారు.

అంతేకాదు తరచూ ఎస్ఎంఎస్‌లు చేస్తూ, కాల్స్ చేస్తూ వుంటే వారిలో చేతివేళ్లలో వుండే ఎముకలు అరిగిపోయే ప్రమాదమూ, వాటికి సంబంధించిన కీళ్ల వ్యాధులు వచ్చే అవకాశం కూడా వుండవచ్చని వైద్య శాస్త్రం చెబుతుంది. తక్కువగా సెల్ వుపయోగించే వారిలో, చేతిలోనో, బ్యాగ్‌లోనో సెల్ వుంచేవారిలో, చెవికి దూరంగా పెట్టుకుని మాట్లాడేవారిలో సెల్ జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా వుంటుంది. కాల్స్ స్పీకర్ పెట్టి మాట్లాడడం సభ్యత కాదు కనుక వీలైనంత తక్కువగా మాట్లాడడం బెటర్. ఎదుటివారిని విసిగిస్తూ వీడియో, ఆడియో ఆటలు ఉపయోగించడం మంచిది కాదు.

మరీ ముఖ్యంగా జర్నీలో సెల్ పెద్ద ప్రమాదాలే తెచ్చిపెడుతోంది. ఒకవైపు డ్రైవ్ చేస్తూనే మరోవైపు సెల్ మాట్లాడడం వల్ల ఏకాగ్రత దెబ్బతిని ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సమయాన్ని ఆదా చేయాలనే ఆరాటానికి సెల్ నాంది పలకడమే కాదు ప్రాణాలకు ముప్పు కూడా తెస్తోంది. 'తస్మాత్ జాగ్రత్త!!' అని ఎంత చెప్పినా వినకపోవడం వారి దరదృష్టం.

మరైతే ఎలా...?!

అయితే సెల్‌ఫోన్‌ని వినియోగించక పోతే ఎలా? అనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. నిజమే. నేటి ప్రపంచ పోకడలకు సెల్‌ఫోన్ అవసరమైనా, అవసరమైనంత వరకే వుపయోగించడం మంచిది. దీనివల్ల ధనం వృధా కాదు. సాంకేతిక పరిజ్ఞానం కూడా వృధా కాదు. అన్ని పనులకు సెల్‌ఫోన్ సమాధానం కాకూడదు. మానవ సంబంధాలు మనసు విప్పి మాట్లాడుకుంటేనే బాగుంటాయి. అపరిచితులకు అడిగిందే తడవుగా నెంబర్లు ఇచ్చేస్తే ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లే! ఆఫర్లు వచ్చాయిని తొందరపడితే అవసరాన్ని వెతుక్కుని ఫోన్ చేసి ఆ డబ్బును ఖర్చు చేయాల్సిన దారిద్ర్యం ఏర్పడుతుంది. కాబట్టి ఆచితూచి సెల్ వినియోగం చేయాలి.

ధనిక వర్గం సెల్‌ఫోన్ నెంబర్లు తరచూ మారుస్తూ కాలర్స్‌ని తగ్గించుకుంటారు. ఎక్కువ సమయం సెల్‌సోదికి ప్రాముఖ్యం ఇవ్వరు. ఆఫర్ల వెంట పడక అవసరమైనప్పుడే ముక్తసరిగా ఉపయోగిస్తారు. సెల్‌ఫోన్‌ని వారు ఒక సాధనంగా వుపయోగిస్తారు తప్ప శరీరంలో అవయవంగా భావించరు. వీటన్నింటికీ పూర్తి భిన్నంగా సామాన్య, మధ్యతరగతి వాళ్లు ఉండడం వల్ల కంపెనీలు, ఆఫర్లు క్షణానిలో రకంగా పుట్టుకొచ్చి వారి జీవితాలను బంధించేస్తున్నాయి.

ఆలోచించగలిగితే సెల్ దుబారా ఎంతో ఇట్టే తెలిసిపోతుంది. సెల్‌జీవితం నుండి విముక్తి లభిస్తుంది. సెల్ స్టేటస్ సింబల్ కాదు. అత్యవసరంలో ఉపయోగపడే సింబల్‌గా కనపడుతుంది. అప్పుడే సెల్ విలువ మరింత పెరుగుతుంది.

- బాసు

కొత్త పుస్తకాలు

జీవన ప్రతిబింబాలు అంజనీదేవి కథలు



అంగలూరి అంజనీదేవి కథలు నిత్యజీవిత గమనంలో ఏదో ఒక పార్శ్వంలో మనకు కనిపించి కనుమరగయ్యేవే. ఏ మధ్యతరగతి కుటుంబంలోకి తొంగి చూసినా ఈమె అక్షరబద్ధం చేసిన సృష్టించిన పాత్రలు మనకు కనపడి, మనల్ని పలకరిస్తాయి. ఆమె ఎక్కడో ఊహల్లో తేలిపోలేదు. తన చుట్టూ ఉన్న వ్యవస్థలోని మధ్యతరగతి జీవితాల్లోని సంఘర్షణలతో కూడిన దాంపత్యం, యువతీయువకుల ప్రేమ, వరకట్నం, వృద్ధాప్య సమస్యలనే కథలుగా మలచడంలో అంజనీదేవి కృతకృత్యులయ్యారు. ఇందులో సమస్యలను ఏకరువు పెట్టడమే కాకుండా పరిష్కారయుతంగా రాసిన వైవిధ్యపూరిత కథలే ఎక్కువ. యువ రచయిత్రిగా మొదలైన ఆమె ప్రస్థానం మధ్యవయస్సులోనూ అదే వరవడితో కొనసాగిస్తున్న అంజనీదేవి అభినందనీయురాలన్న అబ్బూరి ఛాయాదేవిగారి ప్రశంసలో లేశమంత అతిశయోక్తి లేదు. మంచికథలకు కావాల్సిన ప్రవాహశైలి ఆమె రచనల్లో ఉందన్న అంపశయ్య నవీన్‌గారి ప్రశంస యదార్థం. మరిన్ని ఉత్తమ, నాణ్యమైన కథలు అందించాలన్న ప్రొ॥రామచంద్రమౌళిగారి కోరిక సముచితం.

ఇందులో మొత్తం 20 కథలున్నాయి. 'కవిత్వమే ఊపిరిగా' కథలో కథనాయికి కవిత్వం కోసం సంసార జీవితాన్ని వద్దనుకోవడం కొంచెం అతిశయోక్తిగా అనిపించినా అలాంటి క్యారెక్టర్లు ఉన్నారని తెలియజేసినట్లైంది. ఏదైనా మోతాదు మించరాదు. అయితే ముగింపులో ఆ విషయాన్ని గుర్తించేలా చేయకపోవడం రచయిత్రి లోపంగా అనిపించింది. 'గతంలో జీవించకు నేస్తం!', 'ఎంతెంత దూరం' కథల్లో రచయిత్రి తన అభిరుచి అయిన చిత్రలేఖన గురించి చెప్పకనే చెప్పారు. 'చీకటి ఒప్పు' కథలో అసహాయంగా ఉన్న కుటుంబానికి 'సాయం' ముసుగులో అయినవారు ఎలా తోడేల్లవుతారో చక్కగా చెప్పారు. మేనమామ వెర్రిమొర్రి వేషాలకు కథనాయికతో తిక్కకుదిరేలా బుద్ధి చెప్పించడం అటువంటి పరిస్థితులు ఎదుర్కొనేవారికి ధైర్యాన్నిచ్చినట్లైంది. 'జీవితమంటే కథ కాదు' కథలో కథానాయిక అమాయకత్వాన్ని, కథల్ని అన్వయించుకోవడాన్ని రచయిత కళ్లకు కట్టినట్లు రచించారు. ఆఖరికి యదార్థం తెలుసుకొని భర్తతో సంతోషంగా ఉండేలా ఇచ్చిన ముగింపు హాయిగా ఉంది. 'కనువిప్పు' కథ యవ్వనంలో ఆకర్షణనే ప్రేమ అని భావించే యువతకు నిజంగా కనువిప్పు కలిగించారు. 'కాటేసిన ఆశలు' కథలో రచయిత ఆ సంసారంలో తప్పొప్పులను చక్కదిద్దే రీతిలో రాయలేదు. అలా రాసివుంటే బాగుండేది. సమస్యను సమస్యగా ఇచ్చి రఘు భార్యతో వెళ్లిపోవడంతో ముగింపునివ్వడం సరికాదనిపిస్తుంది. 'జ్ఞానోదయం' కథలో వంశోద్ధారకుడి కోసం జీవితాంతం పిల్లల్ని కనాలన్న తల్లితండ్రులకు కనువిప్పు కలిగించారు. 'మానవత్వం మేల్కొంది' కథలో రచయిత కథానాయకుడిలో మానవత్వాన్ని మేల్కొనేలా మలిచిన తీరు అభినందనీయం. ఆడపిల్ల పెళ్లవగానే తల్లిదండ్రుల బాధ్యతను విస్మరించకూడదని చెప్పడం ముదావహం. 'ఆఖరి మజిలీ' కథలో ముసలితనమనేది మహాచెడ్డదని రచయిత తన పాత్రలతో చెప్పించినతీరు నేటి పరిస్థితికి అద్దంపట్టింది. 'వ్యక్తిత్వమే ఊపిరి' కథలో కథనాయికకు నిజంగా ఊపిరిపోశారు రచయిత. మనిషికి శారీరక సుఖమే పరమార్థంకాదు వ్యక్తిత్వమే ప్రధానమని చెప్పినతీరు ప్రశంసనీయంగా ఉంది. 'అనూహ్యం' కథ నిజంగానే అనూహ్యంగా ఉంది. 'స్వార్థం ముసుగులో దాగని త్యాగం' కథలో తల్లిదండ్రుల్ని చూడాల్సిన బాధ్యతను తెలియజెప్పడానికి స్వార్థంతోనే భార్యలో మార్పును తెప్పించేలా చేసిన ప్రయోగం కొత్తగానూ ఆదర్శనీయంగా ఉంది. 'వ్యక్తిత్వమే బాటగా' కథలో తాగుబోతు, తిరుగుబోతు భర్తకి రచయిత ఇచ్చిన ట్రీట్‌మెంటు సదరు మహానుభావుల్లో కొందరికైనా కనువిప్పు కాగలదు. 'అంతరంగ హేల' కథలో ...భర్త అయినా, భార్య అయినా బాధ్యతలకు భయపడకుండా నిలబడాలని ఎంతో చక్కగా చెప్పారు. 'ఆలంబనం' కథలో ఫెమినిజమే సమస్యలు పరిష్కారం కాదని చెప్పడంలో స్పష్టత లోపించింది.

-శాంతిశ్రీ



సూర్యుని ఏడో గుర్రం
ఏ. సూర్యప్రకాశ్
వెల: 60/-, పేజీలు : 94
ప్రతులకు
ఏ. సూర్యప్రకాష్
సూర్యవీణ ప్లాట్ నెం.33
ఇంనెం.8-7-195/5
పి.వి.ఎన్‌క్లేవ్
సమతా నగర్ కాలనీ,
ఓల్డ్ బోయిన్‌పల్లి,
సికింద్రాబాద్ - 500011.

అక్షర శిల్పులు
సయ్యద్ నశీర్ అహ్మద్
వెల: 150/-
పేజీలు : 180
ప్రతులకు
ఆజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్
శివప్రసాద్ వీధి, కొత్తపేట
వినుకొండ - 522647
మరియు
అన్ని పుస్తక విక్రయ కేంద్రాలలో



కథ

బూమ్

- దర్శన్

ఊరి మధ్యన మూడు వీధుల కూడలి బొడ్రాయి. దానికి కొద్ది దూరంలో జెండా దిమ్మె. దసరా పండుగ రోజున జెండా ఎగురవేసేది. ఇంకో పక్కన పీర్లకొట్టం. తాతల నాటి రావి చెట్టు. దాని నీడ విశాలంగా పర్చుకుంటుంది. రోజుల్లో ఎక్కువ భాగం జెండా అరుగును కప్పి ఉంచుతుంది నీడ. ఈ జెండా అరుగునే రచ్చ బండగా ఉపయోగించుకోవడానికి, చాలా మంది కూర్చోవడానికి వీలుగా విశాలంగా, చదరంగా కట్టుకున్నారు పెద్దమనుషులు.

ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయం. వేపపుల్లతో పళ్ళు తోముకుంటూ వచ్చే, పోయే వాళ్ళని పలకరిస్తున్నాడు రంగయ్య. జేబులో మోగుతున్న సెల్‌ఫోనుని తీసి ఆకుపచ్చ బటన్ ఒత్తి "హల్లో ఎవ్వరు మాట్లాడేది" అన్నాడు. ఇరవైఐదుకు పైన అయితేనే బేరం. అంతకన్నా తక్కువయితే మాట్లాడేది లేదు. "హలో.. హలో.. సిగ్నల్ పోయినట్లుంది" అంటూ అంగీ జేబులోకి దూర్చేశాడు సెల్‌ఫోనుని. ఈ పెద్ద మనిషికి అనుచరులు ఆశయ్య, ఊశయ్య, మైసయ్య ఉన్నారు. కరెంటు లైన్‌మేన్ మల్లయ్య కూడా ఉన్నాడు. ఉబుసుపోక మాటలకు కూడుతుంటారు వీళ్ళందరూ.

'నాకు నాలుగు కోట్లు వస్తన్నట్టున్నాయిరా' అన్నాడు రంగయ్య.

'రూపాయలా అమ్మో! సాలనే. ఎక్కడికెల్లి వస్తుంది' ఈ వొరద 'ఆశయ్య' నోరెళ్ళ బెట్టాడు.

'నా గుట్టల్ల సెలక లేదురా ఆ ఇరవై ఎకరాలకు. ఇప్పుడే ఫోనురాలే అందుకే. ఎకరం ఇరవై లక్షలకు అడుగుతున్నారు. ఇరవై ఎకరాలకు నాల్గు కోట్లు రావు మరి.

'ఇరవై ఇరవైలు నాల్గొందల లక్షలు.. అంటే నాలుగుకోట్లు అయితయి'.

"నాలుగుకోట్లు అంటే మస్తు పైసలు కదా? ఏం చేయాల్నో సోంచాయిస్తలేదురా"

'మల్లయ్యా! మరి ఈ నన్నూరు లక్షలు నేనేంజేసుకోను!'

'నీకు ముగ్గురు కొడుకులు ఆరుగురు బిడ్డలు. పట్నంల హైదరాబాదుల తలా ఓ ఇల్లు కొనియ్యి. ఇండ్లో, ఆపార్టుమెంట్లో గాని ముప్పై నలభై లక్షలున్నాయంట. నీ కొచ్చే డబ్బు ఆడికాడికి సరిపోతది. ఏం మిగలవ్'.

'పెద్ద బిడ్డకు కట్నమింకా పురాగ ఇయ్యలేదంటగా!' ఆశయ్య గుర్తు చేశాడు.

'ఏహ్, తర్వాత మస్తుగ ఇచ్చిన్రా. అందరికీ మస్తుగ ఇచ్చిన. ఎవ్వరికీ ఏమిచ్చేది లేదు'

'నడిపి కొడుకు నష్టాల్లో ఉన్నాడుగా. పాపం ముగ్గురూ ఆడపిల్లలే. ఆళ్ళ పెళ్ళిండ్లు సెయ్యాలగా? ఆయనకు ఇన్నియ్యరాదు'

'ఆడికి ఎంతిచ్చినా దండగే. నా పేరు ఖరాబు జేస్తుండు. తరతరాల దాకా నా పేరు గుర్తుండేట్టుగా ఏదైనా చెయ్యాలనుందిరా!'

'మనూళ్ళో సరైన బడి వసతి లేదు. గదులు సాలక సెట్ల కింద పాఠాలు సెప్తుండ్రు పంతుళ్ళు. గదులు కట్టియ్యరాదు. నీ పేరుంటది' మరొకరు.

'మనూరోళ్ళంతా బద్మాషోళ్ళు ఎంత జేసినా దండుగే. నా పేరు కొట్టేస్తరు'

'అట్లా అయితే పక్కఊరి గుట్టల్ల పెద్దగుడి కడ్తున్నాడంట పట్నం నుంచి వచ్చిన పెద్ద స్వామి. కార్లల్ల, బస్సుల్ల మంది వొచ్చి పోతున్నరంట. గుడి సుట్టూ పూల తోటంట. వంటశాల, స్నానాల గుండాలు, దిక్కులేనోళ్ళకు, ముసలోళ్లకు ఆశ్రమమంట. అవ్వన్నీ కట్టడానికి బోలెడు డబ్బుగావాల్నంట. ఎవ్వరు ఏది కట్టిస్తే దానికి ఆళ్ళపేరు పెడ్తరంట. నీ పేరు ప్రఖ్యాతం కావడానికి అక్కడ పెట్టుబడి పెట్టు' అంతకు మునుపే వచ్చి వీరి సంభాషణా సారాంశమంతా అర్థం జేసుకున్న పూజారి రామయ్య సలహా ఇచ్చాడు.

'అయితే నేనో కోటి రూపాయలిస్తాను. నా పేరు మీద ఏం కడ్తారో కనుక్కో పంతులు'

"అట్లనే. వచ్చేవారం ఆలయం సంస్థాపన వార్షికోత్సవాలున్నాయి. నాతోరా. ఆలయ సంస్థాపకుడు అయిన పెద్ద స్వామిని పరిచయం చేస్తా. ఆ ఉత్సవాల్లో వేదిక మీద ప్రకటిస్తే నీకు పెద్ద పేరొస్తది. పేపర్ల వస్తది'

'తగాదాల్లో ఉన్న ఈయన భూమికి ఇంకా బేరమే కుదరలేదు. డబ్బు రానేలేదు. అప్పుడే ఇచ్చేస్తున్నాడేంది' మల్లయ్యది స్వగతం. ఆశయ్య, ఊశయ్య నోరెళ్ళబెట్టారు. మైసయ్యకు అంతా మాయగా ఉంది.

'నాకు నాలుగు కోట్లు వస్తన్నయి. కోటి రూపాయలు గుడికిస్తా. ఇంకా మూడుకోట్లు ఉంటయి. ఏం చేయాలే?' ఎదురైన వాళ్ళకల్లా, ఫోన్ చేసిన వాళ్ళకల్లా చెప్తూనే ఉన్నాడు సలహాలు అడుగుతూనే ఉన్నాడు రంగయ్య.

ఈయనకెన్ని డబ్బు లొస్తున్నాయో, తానెంత ధనవంతుడవుతుడో తెలపడం కోసమే ఈ అట్టహాసమంతా. మంది సొమ్ముకు ఆశపడేవాడు దానం చేస్తాడంటే ఉన్న ఊళ్ళో ఎవ్వరూ నమ్మరు.

***

చంద్రం రంగయ్య మొదటి సంతానం. భార్యా పిల్లలతో పట్నంలో ఉంటున్నాడు. ఊరి పక్కన ఉన్న పొట్టి గుట్టంత డబ్బు వచ్చినా తృప్తిచెందడు అని అతడి గురించి తెలిసి వాళ్లంతా అంటుంటారు. భూమినమ్మే వార్త అతనికి చేరనే చేరింది. తండ్రి డాంబికాలు బాగా ఎరిగిన వాడే. భూములకు బూమొచ్చింది కాబట్టి ఉత్త మాటలు అనుకోలేక పోయాడు. ఆరా తీసి నిజమేనని నిర్ధారణ చేసుకున్నాడు. ఆ వొచ్చే డబ్బు తమ్ముళ్ళకు చెల్లెళ్లకు చెందనీయకుండా తానొక్కడే పొందాలని పథకం వేశాడు. అక్కలకిస్తాడని చెల్లెళ్లకి, చెల్లెళ్లకిస్తాడని అక్కలకు నమ్మబలికాడు. అట్లా ఆరుగురు చెల్లెళ్లకు ఒకరి మీద ఒకరికి, ఇద్దరు తమ్ముళ్లకు ఒకరిమీద ఒకరికి అనుమానం కలిగేట్లు చేసి మనస్పర్ధలను సృష్టించాడు. భేధాభిప్రాయాలొచ్చి తండ్రితో దూరంగా ఉంటున్న తాను అట్లా ఉంటే నష్టపోతానని తండ్రితో సన్నిహితం కావడానికి పావులు కదిపాడు. కారు డ్రైవరుతో స్కాచ్ విస్కీఫుల్ బాటిల్ పంపాడు. కోడలు మసాల దట్టించిన కోడి మాంసపు వేపుడు టిఫిన్ డబ్బానిండా పెట్టి పంపింది. ఆ మందుతాగి, కోడి వేపుడు తిని పెద్దోడికి తానంటే ప్రేమే అనుకున్నాడు. కోడలు పెద్దింట్ల పుట్టింది. కమ్మగా వండుతది. ఆమె సేతి వంటరుచి ఎవ్వరికీ అబ్బదు అనుకున్నాడు. పెద్దింటి నుంచి వచ్చిన కోడలికిచ్చే గౌరవం కూతుళ్ళకీయడు. రైతు కుటుంబాల నుంచి వచ్చిన చిన్నకోడళ్ళ పట్ల కూడా చిన్నచూపే.

***

రంగయ్య భూమికి బేరం కుదిరింది. ఇరవై ఎకరాలు. ఎకరం ఇరవై లక్షలు. అరవై లక్షలు చెల్లించి మిగతా పైకానికి వాయిదా పెట్టి ఒప్పందం రాసుకున్నారు.

"నాన్నా ఫ్యాక్టరీ పెడదామనుకుంటున్న. సీజన్ బట్టి వ్యాపారం జేస్కుంటూ నెట్టు కొస్తున్నాగానీ నాకింత వరకూ స్థిరత్వం లేదు. ఫ్యాక్టరీకి నీ పేరే పెడతా. బ్యాంకు అప్పిస్తది. కానీ మార్జిన్ మనీకి బ్యాంకు ఖాతాలో నిల్వ ఉండాలే. లోను రాగానే నీ డబ్బు నీకు పువ్వుల్ల పెట్టిస్తా. నీ డబ్బు నాకేమీ వద్దు. ఫ్యాక్టరీ సక్సెస్ అయితే లాభాలు మస్తుగొస్తయి. నీ డబ్బు మీద నాకేమీ

ఆశలేదు" అంటూ చంద్రం తండ్రికి మస్కాకొట్టాడు.

పెద్దోడు బుద్ధిమంతుడు. పైస ఇస్తే రూపాయి జేస్తడు. ఆడు కంపెనీ పెట్టుకుంటే తనకూ పెద్దపేరు వస్తది. తన ప్రతిష్ట పెరుగుతది. వచ్చే డబ్బు పెద్దోడికిస్తేనే సార్థకం అని తనను తాను సముదాయించుకున్నాడు. సమర్థించుకున్నాడు. కొడుకు ఫ్యాక్టరీ అయితే పెట్టాడు. కానీ తండ్రి పేరు పెట్టలేదు. భార్యపేరు పెట్టాడు.

'కంపెనీకి నా పేరు పెడ్తానని డబ్బులు తీసుకుని కోడలి పేరు పెట్టినవేందిరా' అని కొడుకుని నిలదీశాడు.

నీ పేరు పెడితే "ఫ్యాక్టరీ మా నాయనది అని తమ్ముళ్ళు భాగాలకు వొస్తరు తేరగా. డబ్బుమీద ఆళ్ళకు ఆశెక్కువ. ఫ్యాక్టరీ మా నాయనది ఉమ్మడి ఆస్తి అని వాటా కోసం కోర్టుల కేసు పెడ్తరు" అని సమాధానమిచ్చాడు చంద్రం.

✶✶✶

గాలి బుగ్గ గాలెక్కువై పగిలిపోయింది. భూమి బూం డామ్మంది. రంగయ్య భూమికి బయానా ఇచ్చిన వాళ్ళు వాయిదా చెల్లించ లేక ముఖం చాటేశారు. ఒప్పందం రద్దు చేస్తే అంత ధరతో మళ్ళీ కొనేవాళ్ళులేరు. రంగయ్య ఒప్పందం రద్దు పర్చకుండా వారికి మరో వాయిదా ఇచ్చాడు.

వచ్చిన డబ్బుమొత్తం పెద్దన్నే ఎత్తుకు పోయాడని ఆ డబ్బుతోనే ఫ్యాక్టరీ పెట్టాడని రంగయ్య సంతానం అందరికీ తెలిసిపోయింది. ఇంకా డబ్బు వచ్చే అవకాశం లేదని గ్రహించి "ఆడొక్కడే పుట్టాడా. మేం పుట్టలేదా. మాకెందుకు ఇయ్యవు" అని గొడవ మొదలు పెట్టారు.

'ఇంకా పైసలు వొచ్చేది ఉంది. మీ అందరికీ ఇస్తాలే' అని సర్ది చెప్పబోయిన తండ్రికి 'అవ్వొస్తయి. నువ్విస్తవ్. మేం జూస్తం. వొస్తే గిస్తే పెద్దోడే నిన్ను మాయజేసి గుంజుకుపోతడు. నీకంత ఇయ్యాలని ఉంటే అన్న దగ్గర వసూలు జేసి తలా ఇన్ని ఇయ్యి' ఏక కంఠంతో అన్నారు కొడుకులూ కూతుళ్ళు.

'ఆడిస్తలేడు. కంపెనీకి లాభాలొస్తే ఇస్తడంట!' 'లాభాలొస్తున్నాయని ఆయనెప్పుడూ చెప్పడు. వొస్తే కంపెనీని పెద్దగ జేస్తానంటడు. ఇంకోటి పెడ్తానంటడు. ఇంకిన్ని డబ్బులు కావాల్నంటడే కానీ ఇచ్చుడు ఉండదు. ఇట్ల ఎన్నిసార్లు కాలే. నువ్వింతే. పెద్దోడికే ఇయ్య బుద్ధయితది' నిష్టూరమాడి పోయారు.

చిన్న కోడళ్ళిద్దరూ వండి పెట్టేది బందు పెడ్తామన్నారు. కూతుళ్ళు కూడా అంతే చేప్పారు. సంగతి తెలిసిన చంద్రం ఫుల్ బాటిల్ విస్కీ, చికెన్ ముక్కలు పంపించాడు. తిని, తాగి రంగయ్య నిశ్చింతగా పడుకున్నాడు.

✶✶✶

రావి చెట్టు నీడన జెండా అరుగు మీద రంగయ్య అనుచరులతో "నిన్న నా కొడుకులు, బిడ్డలు గొడవ జేసింర్రు. నాకెవ్వరూ వండి పెట్టమంటున్నారు" అని చెప్పుకున్నాడు.

"గంత డబ్బు ఒక్కడికి ఎట్లిస్తవ్. పిల్లలందర్నీ సమంగా సూడాలిగా. గొడవ జెయ్యరా మరి' పెద్ద మనిషివి. ఈడ కూసొని నలుగురికి న్యాయం సెప్పెటోడివి. నువ్వే న్యాయంగ లేకపోతే ఎట్ల? నీ మాట ఎవ్వరింటరు? డబ్బంతా ఒక్కడికి, అదీ మంచి స్థితిలో ఉన్నోడికి ఎట్లిస్తవ్?'

'తీసుకున్న దాంట్ల కెళ్ళి తన భాగం ఉంచుకొని మిగిలిన డబ్బంతా తిరిగి ఇయ్యమను పెద్దాయన్ని. అందరికీ పంచి తప్పు దిద్దుకుంటే సరి అయితది'

తలా ఒకరు జేసిన ఈ వ్యాఖ్యలు రంగయ్యకు రుచించలేదు.

"ఛీ నేను పోసిన మందు తాగుతరు. నాకు తగ్గట్లు మాట్లాడరు. డబ్బు తెచ్చి తలా ఇన్ని ఇస్తే ఏమైతదిరా. దిన వెచ్చాలకు, బండ్లకు, స్కూలు ఫీజులకు ఖర్చుపెట్టుకుంటరు. రెండోడు బిడ్డకు కట్నమిచ్చి పెళ్ళిజేస్తడు. అందరూ ఖర్చు పెట్టేటోళ్లే. అందుకని పెద్దోడికిచ్చిన. ఆడు పెట్టుబడి పెట్టి ఫ్యాక్టరీ పెడ్తనంటే ఇచ్చిన. నా కొడుకు ఒక్కడు పెట్టుబడిదారుడైండా? లేదా? కంపెనీకి యజమాని అయ్యిండా లేదా. ఆ యజమానికి నేను తండ్రినా కానా?

కరెంటు మల్లయ్యకు చిరాకెత్తింది. "ఈ ముసలోడు తిక్కలోడే. ఒక్కణ్ణి పెట్టుబడిదారుడిని చేయడానికి మిగతా కొడుకులను బిచ్చపోళ్ళను చేస్తుండు. కంపెనీ యజమానికి తండ్రినని మురిసిపోతుండు. బిచ్చపోళ్ళకు, దరిద్రులకు తండ్రవుతున్న సంగతి మరుగున పెడ్తుండు" అని అందామనుకున్నాడు. కానీ అనలేకపోయాడు. ఈ తిక్క సెంటిమెంటుని కనిపెట్టిన పెద్దోడు ఉపాయంతో మొత్తం గుంజుతుండు అని భావించాడు.

✶✶✶

'పెద్దమనిషి పట్నం వెళ్ళి వొచ్చిండు. రెండు రోజులైంది. జెండా కాడికి వొస్తలేడు. బయటిక్కూడా వస్తలేదంట. కనుక్కుందాం పాండ్రి' అంటూ రంగయ్యతో ఉండే ఉబుసుపోక పార్టీ అతడింటికి వెళ్ళింది. రంగయ్య ముఖంలో ముందటి హుశారు లేదు, డాంబికం లేదు.

'ఏంది పెద్దమనిషి! అట్ల కూసున్నవ్. ఏదో పరేషాన్ల ఉన్నట్లున్నవ్' ఊశయ్య కదిపాడు.

'ఏం జెప్పుకోనురా! మళ్ళా ఎవ్వడో వొచ్చి భూమి కొంటానని ఆశ పెడితే ఇచ్చిన పైకం మందం మొదట బేరం జేసుకున్నాళ్ళకు మూడెకరాలు పట్టా జేసి రాసిచ్చిన కాగితాలు వాపసు తీసుకుంటిని. కొంటానన్న కొత్త పార్టీ రాలేదు. ఇంక భూమి ఎవ్వరూ కొనరు. నాకాడ పైసలు అయిపోయినై. గుంజడానికి ఏమీ లేదని ఉల్టాఖర్చుని పెద్దోడు ఇంట్లకెళ్ళి ఎళ్ళగొట్టె. మొత్తం అన్నకే ఇస్తవా అని సిన్నోడు, నడిపోడు కొట్లాడిరి. కోడళ్ళు వండి పెట్టమనిరి. బిడ్డలు అలిగి పోయిరి. ఇంత బతుకు బతికి, ఇంతమంది కొడుకులు, బిడ్డలు ఉండి ఏం లాభం? వండి పెట్టే దిక్కులేదు. మా ముసలామె బతికుంటే నాకీగతి రాకపోనేమో' విచారం వ్యక్తం చేశాడు రంగయ్య.

"ఆమే ఉంటే నీకీ స్థితి రాకపోవును. డబ్బంతా ఒక్కడికే ఇయ్యనిచ్చేది కాదు. సంతానం అందరికీ ఇప్పించేది. నువ్వింత పెత్తనం జేస్తవ్. బీదా బిక్కీకి పంచాయితీలు సెప్తవ్. నీ విషయంలో ఎందుకు ఆలోచన సెయ్యలేదు. పెద్దాయన మాటలు నమ్మి నీ కడుపున పుట్టిన నీ సిన్న కొడుకుల్ని ఆగమాగం జేస్తివి. అన్నా తమ్ముళ్ళు పాలోళ్ళు అవుతారేమో. నీకు నీ సిన్న కొడుకుల్ని పాలోళ్ళను జేస్తివి. ఆళ్ళని ఆగం జేస్తివి. ఇప్పుడు నువ్వు ఆగమైనవ్" కరెంటు మల్లయ్య గట్టిగానే అన్నాడు.

ఎవ్వరు ఎంత చెప్పినా తాను చేసింది పొరపాటు అనుకోడు. సరి దిద్దుకోడు. ఒక శ్రీమంతుడికి తాను తండ్రిని అని గర్వంగా ఊహించుకుంటాడు. మరో ఇద్దరు పేద కొడుకులకు తండ్రిని అనుకోడు. అత్తెసరు బతుకులు వెళ్ళదీస్తున్న ఆర్గురు కూతుళ్లకు మెరుగైన స్థితికి సాయం చేసింది లేదు.

ఇంటిపని, వంటపని చేసిపెట్టడానికి ఓ ఆడమనిషిని పెట్టుకుని రంగయ్య కాలం గడుపుతున్నాడు.

రంగయ్య జేబులో సెల్‌ఫోన్ మోగింది. తీసి మాట్లాడాడు. బ్రోకర్ మాట్లాడాడు. 'నాకు నాలుగు కోట్లు వస్తయి కొడుకులకు, బిడ్డలకు ఎవ్వరికీ ఇయ్యను. ప్రకటన చేశాడు' అతడు.

'అట్లా మాట్లాడకు. నీ సిన్న కొడుకులకన్నా కొంచెం ఈయి. న్యాయం జేసినట్లయితది' ఆశయ్య నచ్చ చెప్పబోయాడు. జేబులో సెల్ మళ్ళీ మోగింది. మాట్లాడి జేబులో పెట్టేశాడు.

'నా మనవడు, పెద్దోడి కొడుకు అమెరికా పోతుండంట. ఆడనే పెద్ద సదువులు సదివి కొలువు కూడా అమెరికాలోనే జేస్తడంట. రేపు దావతంట. నన్ను రమ్మంటుండు. అన్నీ నేనే దగ్గరుండి సూస్కోవాలని ఫోను జేసిండు చంద్రం'

'పోతావా మరి' సందిగ్ధంగా అన్నాడు ఊశయ్య. 'నా మనవడు అమెరికాల సదివి ఆడనే కొలువు జేస్తే గొప్పే కదా. సిన్నోళ్ళ కొడుకులు ఊరి బళ్ళనే సదవబెట్టిరి. ఖదరు తక్కువ. ఆ కార్యానికి పోకపోతే ఎట్లా పొంగి పోయాడు రంగయ్య.

'ఈ మనిషికి బుద్ధిరాదు. భూమికి బేరాలొస్తున్నాయి. మళ్ళా గుంజడానికి పెద్దోడు ఎరవేస్తున్నాడు. రేపటి విందు ఖర్చు ఈయనతోనే పెట్టిస్తడు. ఈయనకు అదే ఖుషీ' కరెంటు మల్లయ్య తనలో తాను గొణుక్కున్నాడు.

✶

క్రైమ్ కథ

ఫిర్యాదు

పోలీసులు తలుపులు దబదబమని బాదారు. సుగుణ తలుపులు తెరిచింది. పోలీసులను చూడగానే ఒక్క సారి బావురుమంది."మేము వచ్చాం. ఏడవద్దు. ఆ పోకిరి వెధవల పేర్లు చెప్పు" అని ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

ఏడుస్తూనే చెప్పింది. చకచక నోట్ చేసుకుని క్షణాల్లో ఆకాలనీ ఇళ్లల్లోంచి తీసుకువచ్చి ఆ ఇంటి ముందు నిలిపారు.

"ఈనాకొడుకులేనా?నిన్ను టీజ్ చేస్తున్నది" మరోసారి అడిగాడు.

"ఇదిగోండి ఇతడు నేను లొంగిరాకుంటే ఇద్దరు పిల్లల్నిచంపేస్తామంటున్నాడు. అతడు ఎన్నాళ్లు మాకు దొరక్కుండా ఉంటావో చూస్తాం అని చెవులు పేలిపోయేలా అవమానిస్తుండేవాడు అని ఆరుగురు యువకులగురించి చెప్పి కుళ్లికుళ్లి ఏడ్చింది.

"ఈకాలనీలో పెద్దలున్నారు. ఎవరు నీకు సాయంగా నిలబడ లేదా?"ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

"అదిగోండి ఆ రిటైర్డుపోలీసు కూడా వెకిలిగా నవ్వేవాడు. ఎంత మందిని చూడలేదు ఇలా మడికట్టుకుని ఉంటారనేవాడు. ఎవరు సాయంగా నిలబడలేదు. ఇక్కడ పోలీసులకు ఫిర్యాదుచేసాను. ఒక్కరు పలకలేదు. చివరికి మీపైఅధికారికి న్యాయం చేయకపోతే నేను నాపిల్లలతో సహా ఆత్మహత్య చేసుకుంటానని లిఖితపూర్వకంగా చెప్పాను. ఇప్పుడు మీరురాకుంటే మరోగంటకు ఆత్మహత్య చేసుకునేదాన్ని."

ఆమె మాటలకు ఆ కాలనీలో వాళ్లంతా బిక్కముఖాలు వేసారు. ఆరుగురు పోకిరిగాళ్లను లాఠీలతో కుమ్మేసారు పోలీసులు. రిటైర్డు పోలీసుపై కేసు బనాయించారు. ఇన్‌స్పెక్టర్ కాలనీవాసులకు హెచ్చరిక జారీచేసాడు. సుగుణ నుంచి ఇలాంటి ఫిర్యాదు వస్తే పోలీసులంటే ఏమిటో కాలనీ మొత్తానికి చూపిస్తాను. ఈ ఆరుగురుపై నానా రకాలకేసులు బనాయించి కనీసం ఏడాదివరకు బయటికి రాకుండా జైలుకుపంపుతాను. నిత్యం పోలీసు కన్ను ఈసుగుణ మీద ఉంటుంది. ఆమె ఫిర్యాదు చేసిన మరుక్షణం ఎంతటివాడినైనా వదలను" చెప్పి నిందితుల్ని వ్యాన్ ఎక్కించుకుని వెళ్లిపోయాడు.

■■■

సుగుణ భర్తచనిపోయాక బ్రతుకు తెరువుకోసం ఒక గోల్డుషాపులో పనికి కుదిరింది. ఆమె సహజంగా అందంగా ఉన్నందున కష్టమర్లకు ఆభరణాలు చూపడానికి షాపువారు పెట్టుకున్నారు. ఆమె కౌంటర్ లాభాల్లో ఉన్నందున ఆమెకు ఎక్కువగానే జీతమిచ్చేవారు. ఈ

> "నేను ఆత్మహత్య చేసుకోను.నేను నిరపరాధినని నిరూపణ కావాలి అందుకే బతికిఉన్నాను" అని చెప్పింది.ఆడపోలీసులు ఆమెను చావగొట్టారు.దోపిడికి గురయ్యింది ఇరవైలక్షలరూపాయల ఆభర ణాలు ఎత్తుకుపోయిన దొంగలు ఆచూకి తెలిసిరాలేదు. పోలీసులకు ఉన్న ఏకైక ఆధారం సుగుణే.

నేపథ్యంలో ఆమె తనకాలనీలో పోకిరీల వేదింపులు ఎక్కువైనందున ఆత్మహత్యవరకు వెళ్లింది.

సుగుణ ఇంటికి ఆరాత్రి కాలనీవారు పలువురు వచ్చారు.

"జరిగిందేదో జరిగిపోయింది. ఆరుగురు కుర్రవెధవలు తెలిసో తెలియకో ఏదోచేసారు. వారిని నివారించకపోవడం మాదే తప్పు. నీవు ఇప్పుడు ఫిర్యాదు వెనక్కి తీసుకో! లేకుంటే వారిని పోలీసులు బతకనీయరు" అని కాళ్లా వేళ్లాపడ్డారు.

ఆ రాత్రి కాలనీవాసులతో సుగుణ పోలీసుఠాణాకు వెళ్లింది.

అప్పటికే ఆరుగురు చావుదెబ్బలుతిని సెల్‌లో గోడలకు చేరగిలబడి ఉన్నారు. వారినిచూడగానే వారి బంధువులు లబోదిబోమన్నారు. సుగుణ పోలీసులకు ప్రాధేయపడింది. తొలివార్నింగ్ కింద ఆరుగురిని వదిలేసారు. ఆరోజునుంచి సుగుణ ఇంటివైపు ఏఒక్కరూ చూడలేదు సరికదా టౌన్‌లో కూడా ఆమెను కామెంట్ చేయడానికి భయపడిపోయారు. ఆరుమాసాలు గడిచాయి. ఒకరోజు పోలీసు వాన్ వచ్చింది. సుగుణను గోల్డుషాపులో దొంగలకు సహకరించిదనే ఆరోపణపై తీసుకుపోయారు. కాలనీలో కోడైకూసింది.

'ఎంతో గొప్పదానిలా వీధిపిల్లకాయల్ని చావగొట్టించిన సుగుణ దొంగలతో చేతులు కలిపి గోల్డుషాపుకు తాళాలు వేయకుండా సహకరించిందట. పోలీసులు చావగొట్టి చెప్పిస్తారు. అసలు దొంగలు ఎవరైంది సుగుణకు తెలుసని పోలీసులు ఆదిశలో ఇంటరాగేషన్ చేస్తున్నారని చెవులు కొరుక్కున్నారు.

రెండురోజులు సుగుణ సెల్‌లో బిక్కుబిక్కుమని కూర్చుంది. పోలీసులు ఆమె ఎంత చెప్పినా వినకుండా దొంగల ఆచూకి చెప్పమని హింసించి చెప్పించే ప్రయత్నంలో పడ్డారు. పత్రికల్లో కూడా సుగుణ దొంగలతో చేతులు కలిపినందునే తాళాలు వేయలేదు. ఆమె వారి గుట్టువిప్పితే దొంగలు ఎవరో తెలిసిపోతుందని రాసాయి. ఆమె మెడకు బంగారం దోపిడి చుట్టుకుంది.

మూడోరోజు అర్ధరాత్రివేళ సుగుణను పోలీసులు ఇంటరాగేషన్ చేసారు.

"నేను ఆత్మహత్య చేసుకోను. నేను నిరపరాధినని నిరూపణ కావాలి అందుకే బతికిఉన్నాను" అని చెప్పింది. ఆడపోలీసులు ఆమెను చావగొట్టారు. దోపిడికి గురయ్యింది ఇరవైలక్షలరూపాయల ఆభరణాలు. ఎత్తుకుపోయిన దొంగలు ఆచూకి తెలిసిరాలేదు. పోలీసులకు ఉన్న ఏకైక ఆధారం సుగుణే.

అప్పుడే సెల్ మోగింది. ఇన్‌స్పెక్టర్ చెవికి అదిమాడు "సార్ గోల్డు దొంగల ఆచూకి మావద్ద ఉంది. ఆమె నిరపరాధి. ఈదొంగతనానికి పాల్పడింది కేవలం ఇద్దరే. వారు ఆసుపత్రిలో ఎడ్మిట్ అయ్యారు. వారు ఆటోలో పారిపోతుండగా ఆటో చెట్టుకు గుద్దుకుంది. చిన్నగాయాలతో ఇద్దరుదొంగలు పారిపోయి ధర్మాసుపత్రిలో జాయిన్ అయ్యారు" అని వివరంగా చెప్పాడొకడు.

క్షణాల్లో పోలీసులు ఇద్దరిని తీసుకుని ఠాణాకు తెచ్చారు. వారి వద్ద ఉన్న చింకిసంచిల్లో ఆభరణాలు ఒకగుడ్డలో చుట్టబడి ఉన్నాయి. వారు నేరాన్ని ఒప్పేసుకున్నారు. ఇందులో సుగుణకు సంబంధం లేదు. ఆమె ఎవరో మాకుతెలియదు. మేమిద్దరం తాళంచెవుల తయారీలో నిపుణులం. తెల్లగ్గా షాపులో కౌంటర్ తెరిచామని చెప్పా రు. ఎవరో అజ్ఞాతవ్యక్తి ఇచ్చిన ఫోన్ సమాచారంతో దొంగలు దొరికారని పోలీసులు సంబరపడ్డారు.

అప్పుడే ఠాణాకు వచ్చారు కాలనీ ఆరుగురు పోకిరీలు.

"సార్ సుగుణ ఆరోజు మా టీజింగ్‌ను క్షమించేసి మీనుంచి రక్షించింది. ఆమె ఎంతోమంచిది. ఆమెకోసం పోలీసుల్లా పరిశోధించాం. ఆ గోల్డుషాపు అర్ధరాత్రి దోపిడికి గురయ్యింది. అదే రూట్‌లో వెళ్లే ఒకఆటో చెట్టుకు గుద్దుకుంది. దాని డ్రయివర్ గాయపడలేదు. కానీ అందులో ప్రయాణించే ఇద్దరు గాయపడ్డారు.వారు ఆటోదిగి పారి పోయారని చెప్పాడు. అప్పుడు ఆదిశలో సాగాం. వారు సామాన్యుల్లా ఉన్నారని చెప్పడంతో ధర్మాసుపత్రిలో ఆ డ్రయివర్‌తో వెళ్లాం. వాడు గుర్తుపట్టాడు. వారి గురించి వాకబుచేసాక మీకు ఉప్పందించాం"

సుగుణ వారిని చూసి ఆశ్చర్యపోయింది.

- యర్నాగుల సుధాకరరావు

మనసా తెలుసా?

మార్కెట్ మాయ

పక్కింటి సీతకూ వాళ్లాయన రఘుకూ ప్రతి రోజూ గొడవ జరగాల్సిందే. మరీ ముఖ్యంగా అతగాడు బజారుకెళ్లొచ్చిన వెంటనే. కారణం ఎంతకూ అర్థంకాదు. చివరికి ఉండబట్టలేక ఓ రోజు నేనే వారిని అడిగాను. రఘు బజారుకెళ్లేప్పుడు జేబులో వేసుకొని వెళ్లిన డబ్బులు ఇంటికి వచ్చేటప్పటికి ఉండవు. వందే కాదు. రెండొందలు, మూడొందలు, వెయ్యి రూపాయలు వేసుకెళ్లినా ఖాళీ జేబుతో వస్తాడు. కాకపోతే సెల్ ఫోన్ సిమ్‌కార్డో, ఓ కొత్త చీరో, ఏదైనా కొత్త వస్తువో ... ఏదో ఒకటి తీసుకొస్తాడు. అసలవి అవసరమా అన్న ఆలోచనగానీ, డబ్బులు పొదుపు చేయాలనే యావగానీ అతనికుండదని ఆమె గొడవ. నాకు మాత్రం అలా ఉండదా? బయటికెళ్లినప్పుడు మంచిమంచి ఆఫర్లు వస్తేనే కొంటాను. నేనేమైనా తిని తాగుతున్నానా? అలాంటి ఆఫర్లు పోతే మళ్లీ వస్తాయో రావోనని కొంటున్నానని రఘు వాదన. ఇది ఆ ఒక్క ఇంటి సమస్యే కాదుకదా...

ఇదో మార్కెట్ మాయాజాలం. మంచి ఆఫర్లు ఉన్నాయని జనాన్ని బురిడీ కొట్టించడానికి వ్యాపారులు వేసే గాలం. అందుకే వాటిని డేంజర్ బోర్డులనొచ్చు. వాటిని చూసి లోపలికెళ్లాక అసలు సిసలు షరతులు ఒక్కొక్కటి చెబుతారు ఆ షాపువారు. వారు చూపించిన వాటికే ఆ ఆఫర్లు వర్తిస్తాయి. అంతకన్నా మంచివి కావాలన్నా, మన కంటికి నచ్చినవి మన సొంతం కావాలన్నా ధర అనుకున్నదానికంటే పెరిగిపోతుంది. ఆ సమయంలో జేబులో కొంచెం డబ్బులున్నట్లు అనిపిస్తే ఆ షాపు వాడి గాలం పని చేసినట్లే. ఇదీ నేటి మార్కెట్ తీరు.

బట్టలు, వస్తువుల... షాపుల ముందు 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' బోర్డులు కనిపిస్తాయి. ఆహా... ఒకటి కొంటే మరొకటి ఉచితంగా వస్తుంది కదా అని లోపలికెళ్తాం. ఈ సమయంలో ధర గురించి కూడా మనకు చాలా వరకు తెలిసుండదు. అలా షాపులోకెళ్లగానే రకరకాల వస్తువులు మనల్ని ఆకర్షిస్తుంటాయి. అదే సమయంలో మనకు వాడు ఇచ్చిన ఆఫర్ వస్తువు ఆ అమరికలో కొట్టుకుపోతుంది. పైగా వాడు చెప్పిన ధర ఫిక్స్ చేసిన వస్తువుకే వర్తిస్తుంది. అక్కడి అలంకరణ తీరు వల్ల మనం కొనాలనుకున్నదానికంటే వాడు మన చేత కొనివ్వాలనుకున్నదే ఎక్కువ ఆకర్షిస్తుంది. కాకపోతే మనం కొనాలనుకున్న దానికంటే ధర కేవలం రూ100 ఎక్కువ. పోనీ మంచి వస్తువు మన సొంతమవుతుంది కదా..మళ్లీ మళ్లీ ఇక్కడికి వస్తామా? అని పరిపరి విధాలుగా ఆలోచిస్తాం. మన ఆలోచన దానిని కొనాలనే ఉద్దేశ్యంలోనే ఉంటుంది. ఇలా మనకు తెలియకుండానే మనం వాడి బుట్టలో పడిపోతాం. ఈ సమయంలో జేబులో కొంత డబ్బులు ఎక్కువగా ఉంటే ఆకర్షిస్తున్న వస్తువువైపే పరిగెడతాం.

నిజంగా అవసరమై వెళ్లామా?

మన ఇంట్లో ఆ వస్తువు అవసరముండి వెళ్లినప్పుడు అక్కడి ఆఫర్లకు ఆకర్షితులై కొంత డబ్బు ఎక్కువో తక్కువో పెడితే పర్వాలేదు. కాని మనం ఏదో పనిమీద వెళ్తున్నప్పుడు ఊహించని విధంగా ఓ వస్తువును కొనాలనిపిస్తే ఇది మనకు భారమే అవుతుంది.

డబ్బు సంపాదించడం కష్టమే కాని ఖర్చు పెట్టడం చాలా తేలికైన పని. మన చేతిలో ఉన్న డబ్బును ఖర్చు చేయించడానికి చుట్టూ ఉండే అన్ని ద్వారాలు తెరిచి స్వాగతిస్తుంటాయి. కాని మనం కష్టాల్లో ఉన్నప్పుడు (ముఖ్యంగా డబ్బు పరంగా) ఆదుకోవడానికి ఏ ద్వారమూ కనిపించదు. ఆ క్షణం ఎడారిలో ఒంటరిలా, విశ్వమంతా చీకటిగా కనిపిస్తుంది. అంతా డబ్బుమయమైపోయిన ఈ రోజుల్లో ఇలాంటివాటి పట్ల జాగ్రత్తగా మెలగడం ఎంతైనా అవసరం. అందుకే డబ్బు విషయంలో ఇలాంటి డేంజర్ బోర్డుల బారిన పడకుండా కాపాడుకుంటే మన సంపాదనలో 90శాతం డబ్బులు ఆదా చేసినట్లే. ఉన్న జీతం సరిపోకపోవడం వల్లే కదా మనకీ కష్టాలు. ఎక్కువ జీతం వస్తే ఇన్ని ఇబ్బందులు ఉండేవా? అని కొందరు అనుకుంటారు. ఎంత చెట్టుకు అంతగాలి అన్నట్లు మనం ఎంత సంపాదిస్తే అంతే ఖర్చు చేయాలి. కాని మనం అంతకు మించి ఖర్చు చేస్తాం. అందువల్లే కష్టాలు వస్తుంటాయి. మన బడ్జెట్‌కు ప్రధాన శత్రువు ఈ డేంజర్ బోర్డులే. అందుకే ఇలాంటి వాటి పట్ల తగు జాగ్రత్తలు పాటించాల్సిందే.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- మనం ఏదో పనిపై బయటికెళ్లినప్పుడు ఇలాంటి డేంజర్ బోర్డుల గురించి పెద్దగా పట్టించుకోకపోవడం మంచిది. ఏ పని మీద వెళ్లామో దానిపైనే దృష్టి పెట్టాలి.
- బజారుకెళ్లేటప్పుడు ముందుగానే ఏయే వస్తువులు అవసరమో జాబితా రాసుకుంటే ఉపయోగం.
- కొనాలనుకున్న వస్తువుకు ఎంత ఖర్చు పెట్టాలో కూడా ముందే నిర్ణయించుకోవాలి. అంతకు తక్కువవైతే మంచిదే. ఎక్కువైతేనే ఇబ్బంది.
- కొనాలనుకున్న వస్తువు గురించి తోటి మిత్రులతో చర్చిస్తే చాలా ఉపయోగం. ఎక్కడ, ఎంత ధరకు లభిస్తుందో తెలిసే అవకాశముంటుంది. దీంతో బడ్జెట్‌ను ముందే అంచనా వేసుకోగలుగుతాం.
- ఈ డేంజర్ బోర్డులపై లభించే వస్తువుల్లో ఎక్కువగా మన్నిక తక్కువవేనని గుర్తించండి.
- ఓల్డ్ స్టాక్‌ను వదిలించుకోవడానికి, నాణ్యత తక్కువగల వస్తువులు అమ్మకాలపైనే ఎక్కువగా ఇలాంటి బోర్డులు దర్శనమిస్తాయి.
- మనం కొనాలనుకున్న వస్తువుకు పెట్టాలనుకున్న రేటు లోపే పెట్టాలి. కాని ఆకర్షణకు లోను కావద్దు. ఇబ్బందులు 'కొని' తెచ్చుకోవద్దు.
- కుటుంబ సభ్యులు కూడా ఖర్చులు తగ్గించుకునేలా వారిని ప్రోత్సహించాలి.
- ముందు జాగ్రత్త పేరుతో అవసరం లేకున్నా ముందుగానే తెచ్చిపెట్టుకోవడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు.
- ఈ డేంజర్ బోర్డులపై పెట్టే ఎక్కువ వస్తువుల్లో గ్యారెంటీలు, వారెంటీలు ఉండవని గుర్తించండి. అంటే మనం కొన్న వస్తువు చెడిపోయినా, పాడైపోయినా అంతే సంగతులు.

-ఓగోటి కిరణ్‌కుమార్

ఇంగ్లీషు పదం

హాయ్ పిల్లలూ! మేం వారం వారం ఇచ్చే ఇంగ్లీషు పదాన్ని తెలుగులో ఏమంటారో తెలుసుకుంటున్నారా! అందుకోసం కాసేపైనా డిక్షనరీని తిరగేస్తున్నారా? దీనివల్ల ఎంచక్కా కొన్ని పదాలు మీ మెదడులోకి దూరిపోతాయి. మరి ఈ వారం ఇంగ్లీషు పదమేంటో చూద్దామా? ఓవెన్ (oven). అదేనర్రా బిస్కెట్లు, కేకులు, బ్రెడ్ తయారు చేస్తారు కదా. దాన్ని తెలుగులో ఏమంటారు? ఆలోచించండి. వెతకండి. అయినా తెలియకపోతే కింద జవాబులో చూడండి.



జవాబు: పొయ్యి.

రంగులు అద్దాలోచ్!

చేసేద్దాం

బూరతో టోపీ

హాయ్ ఫ్రెండ్స్! ఎండ వచ్చినా, వాన వచ్చినా వెంటనే గుర్తొచ్చేవేంటి? టోపీ, గొడుగు. ఎండ మండుతున్నా, వాన తడిపేస్తున్నా బయటికెళ్లాల్సి వస్తే... హాయిగా టోపీ పెట్టుకునో, గొడుగు వేసుకునో వెళ్లిపోవచ్చు. ఈ వారం టోపీని తయారు చేయడమెలాగో తెలుసుకుందామా? మాకు రాదు కదా! ఎలా? అనుకుంటున్నారా? ఇదిగో ఇలా...

కావలసిన వస్తువులు

బూర
పాత న్యూస్ పేపరు
చిన్న పెట్టె (అగ్గిపెట్టె)
తెల్లని గమ్
పసుపు రంగు పెయింటు

తయారుచేసే పద్ధతి

ముందుగా మీ తలకు సరిగ్గా సరిపోయే సైజుకు బూర ఊదండి. పాత న్యూస్ పేపరును చిన్న చిన్న ముక్కలుగా చింపండి. తరువాత వాటిని గమ్‌తో బూర చుట్టూతా అంటించండి. ఇప్పుడు బూరను ఎండబెట్టాలి. తరువాత మళ్లీ ఇంకో పొర కాగితాలను బూర చుట్టూ అంటించాలి. ఇప్పుడు అది పూర్తిగా ఎండిన తరువాత బూరలోని గాలిని తీసేయాలి. ఇప్పుడు దాన్ని గిన్నె ఆకారంలో ఒక వైపు లోపలికి అదమాలి. తరువాత దాని లోపలి భాగం మధ్యలో అగ్గిపెట్టెను అంటించండి. ఇప్పుడు మళ్లీ ఒక పొర పేపర్లను టోపీ అంతా అంటించండి. అది పూర్తిగా ఎండిన తరువాత మీకు నచ్చిన రంగు పెయింటు వేయండి. అంతే! టోపీ రెడీ అయిపోయినట్టే. వానలోనో, ఎండలోనో తప్పక బయటికి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఎంచక్కా మనం చేసుకున్న టోపీ పెట్టుకుని వెళ్లొచ్చు. ఐడియా బావుందా.



జానా

ఎగరలేని పక్షి



✍ పెంగ్విన్లు పక్షులే అయినప్పటికీ అవి ఎగరలేవు. కానీ ఈత కొట్టడంలో మాత్రం మంచి నైపుణ్యం చూయిస్తాయి.

✍ ఇవి గుంపులుగా గుంపులుగా ఉంటాయి.

✍ ఈ పక్షులు గుడ్లు పెట్టడం ద్వారా తమ సంతతిని పెంపొందించుకుంటాయి.

✍ ఆడ పెంగ్విన్లు గుడ్లు పెట్టాక వాటి బాధ్యతనంతా మగ పక్షులే తీసుకుంటాయి.

✍ వీటికి రోగనిరోధక శక్తి తక్కువ.

✍ మంచు మీద త్వరగా నడవాలనుకుంటే వాటి పొట్టను కింద ఆనించి కాళ్లను జరుపుతాయి.

✍ నీళ్లలో 6 అడుగుల వరకు దూకగలవు. నీళ్లలో 6 సెకన్ల వరకు ఊపిరి పీల్చకుండా ఉండగలవు.

✍ చలికి తట్టుకోవడానికి దాని ఒంటిమీద ఈకలు దట్టంగా ఉంటాయి.

✍ ప్రపంచంలో పెంగ్విన్ల సంఖ్య దాదాపుగా 100 మిలియన్లు.

✍ పెంగ్విన్లు ఉప్పునీటిని తాగగలవు.

హా...హా...హా

చీమ ఈత

ఏనుగు, చీమ స్నేహితులు. అవి రెండూ కలిసి ఈత కొట్టడానికి వెళ్లాయి. అయితే చీమ ఈత కొడుతున్నప్పుడు ఏనుగు, ఏనుగు ఈత కొడుతున్నప్పుడు చీమ గట్టు మీద ఉంటున్నాయి. ఎందుకు?

జవాబు: ఒకటే స్విమ్మింగ్ డ్రస్ ఉంది కనుక!

అంత పేదవాళ్లా?



లలిత: అమ్మా! లక్కీ వాళ్లు అంత పేదవాళ్లా?

తల్లి: మరీ అంత కాదే. ఎందుకలా అడిగావు?

లలిత: లక్కీ ఒక్క రూపాయి బిళ్ల మింగితే వాళ్ల అమ్మ ఒకటే కంగారు పడుతోంది.

తెలుసా?

(ఇద్దరు తమ తండ్రుల గురించి పొగుడ్తుంటారు)

మొదటివాడు: నీకు సూయజ్ కాలువ తెలుసా? అది మా నాన్నే తవ్వాడు.

రెండవవాడు: నీకు మృత సముద్రం తెలుసా? దాన్ని మా నాన్నే చంపాడు.

ఫన్ క్విజ్

ఎప్పుడు వెళ్తుంది?

హాయ్ పిల్లలూ మీకొక చిక్కు ప్రశ్న వేస్తాను. కాస్త ఆలోచించి సమాధానం చెప్పాలి మరి. సరేనా!

తెల్లని కుక్క ఎప్పుడు ఇంట్లోకి వెళ్తుంది?

ఏమయ్యాయి?

ఒకతను బ్యాంకు నుంచి 300 రూపాయలు డ్రా చేశాడు. వాటిని జాగ్రత్తగా తన ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు. ఆ రోజు మొత్తంలో 23 రూపాయలు ఖర్చు పెట్టాడు. మరుసటి రోజు ఉదయం బయటికి వెళ్తున్నప్పుడు ప్యాంటు జేబులోంచి డబ్బులు తీసుకుని చూస్తే అందులో 10 రూపాయలు మాత్రమే ఉంటాయి. ఎవరూ తీయలేదు. అతనూ పోగొట్టుకోలేదు. ఎవ్వరికీ ఇవ్వలేదు. మరి మిగిలిన డబ్బులు ఏమయ్యాయో చెప్పగలరా?

మాటల కోట - 4

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2	3			4		5
		6			7			
8	9		11	12			13	
14			15			16		
	17	18			19			
20		21			22			23
24				25			26	
						27		
28			29				30	

ఆధారాలు

అడ్డం

1. రాజ్యసభకు సైకిలుపై వెళ్లిన ప్రజల మనిషి. ఇంటి పేరు చాలు.(5)
4. ముద్ద అంటే దాని పేరు ఇట్టే గుర్తుకొస్తుంది. బంతి కాదు, ఇంకొకటి (4)
6. నాడు కురుపాండవుల మధ్య రగిలింది. నేడు రాయలసీమ ప్రత్యేకత తిరగబడింది.(2)
7. ఇంటిలో కొంత భాగం. (2)
8. పైనకాదు. మాట్లాడేది (2)
11. నస ఉన్న పసందైన పండు (3)
13. ఆభరణం, ఎడ్ల బండి తొట్టి (2)
14. అసలు పంట కాదు, తెరపి కోసం వేసేది (2)
15. అబద్ధం (2)
16. లేయరు మాతృభాషలో (2)
17. తిరగబడిన జాగ్రత్త (2)
19. గుంత (3)
21. క్షమించటమే పొట్టిగా (2)
22. ఇది బాగా వేసాడంటే మొనగాడయిన రైతే (2)
24. ఒత్తు లేని చెలికాడు, స్నేహితుడు... గజిబిజి అయ్యాడు. (3)
25. తర్వాత, న చేరితే మురికి (2)
26. మీ అమ్మాయిని పిలవండి (2)
27. తర్వాత, తిరిగి (3)
28. పెద్ద, గొప్ప. తెలుగు మెగా (2)
29. చిట్ట చివరిది. లక్ష్యం. చావు గతి తప్పింది మరి (3)
30. తోడు అటునుంచి ఇటు (2)

నిలువు

1. గగుర్పాటు (4)
2. నూరు నూర్లు (2)
3. పొట్టచెక్కలయ్యేది రెండుసార్లు (4)
4. ప్రజ (2)
5. ఆవారా రంగయ్యను గజిబిజిగా పిలవండి. (3)
7. ఆయాసం (2)
9. పేదరికం. (3)
12. నలుపు. అయ్య కలిపితే కృష్ణుడి ముద్దుపేరు. (2)
13. స్వర్గం కాదు. పాపులు ఇక్కడకు పోతారని కొందరి నమ్మిక.(3)
16. మొక్కల గుత్తి బహువచనం (3)
18. తెగ తినేవాడు (4)
19. చెక్కకూ, బంగారానికీ రూపమిచ్చే ఆచారి (3)
20. ధర్మరాజు ఇల్లు గందరగోళపడింది. దీని సందర్శన నుంచే కురుపాండవుల మధ్య అడ్డం ఆరులోది ప్రారంభమయింది. (4)
23. గజిబిజిగా అమ్మ పాడేది (4)
25. మురికి (3)
26. నకలు పాట, కవిత్వం ఆంగ్లంలో (3)

జవాబు - మాటలకోట 3

1 ఏ	2 ట	3 వా	లు		4 శి	ల		5 ప
6 లి	క్క	రు		7 లే	ఖ		8 మ	సి
9 క	రి		10 వా	మి		11 నా	ను	డి
పా		12 కా	కి		13 క	రు	వు	
14 ము	దు	స	లి		మ			15 సి
లు		లం		16 పా	ల	17 పుం	18 త	
	19 రి		20 సీ	తా		21 డా	గు	లు
22 ది		23 గం	గా	ళం		24 కో	రు	
25 ఆ	లా	ప	న		26 కు	రు	లు	మా

నక్క - నగ



సమ్మయ్య అనే వేటగాడు వల పెడితే నల్ల నక్క పడ్డది. "నన్ను తీసుకెళితే ఈ ఒక్కరోజే తింటావు. కానీ, వదిలిపెడితే జీవితాంతం సుఖపడే మార్గం చూపిస్తా" అంది మానవ భాషలో.

ఆశ్చర్యపడ్డ గిరిజనుడు దాని మాటలు నమ్మాడు. వదిలేస్తూ " ఈ అడవి చివరనున్న గోరింకపల్లి మా ఊరు" అని చెప్పి వెళ్లిపోయాడు.

ఇది జరిగిన పదిరోజుల తర్వాత సరవయ్యనే వ్యాపారస్తుడు అడవిలోంచి వెళుతుంటే నక్క ఆపింది. "ఏ ఊరు నీది, ఎక్కడికి పోతున్నావు?" అని ప్రశ్నించింది.

అతను భయపడుతూ, "మాది సుంకేసుల, గోరింకపల్లి. పనిమీద పోతున్నాను" అన్నాడు.

"నిన్నేం చేయను కానీ, ఈ కాసుల పేరు తీసుకెళ్లి గోరింకపల్లిలో సమ్మయ్య అనే వేటగాడుంటాడు. అతనికి నల్లనక్క ఇచ్చిందని ఇవ్వు. ఇవ్వక పోయావో, మీ ఊరు వచ్చి మరీ చంపుతా" అని భయపెట్టింది. తర్వాత ఇరవై ఐదు బిళ్లలున్న కాసుల పేరు అందించింది.

వ్యాపారి వినయంగా "తప్పకుండా అప్పగిస్తా" అంటూ కాసుల పేరు జేబులో వేసుకుని, ముందుకు కదిలాడు. ఊరి ముందుకు వెళ్లగానే, అతనికి దుర్బుద్ధి పుట్టింది. 'ఆ మళ్లీ ఆ నక్కకు మనం కనిపిస్తే కదా' అనుకుని అందులోని పది బిళ్లల్ని తీసుకుని జేబులో వేసుకున్నాడు. పదిహేను బిళ్లలున్న కాసుల పేరు సమ్మయ్యకిచ్చి "నల్ల నక్క నీకిమ్మని ఇచ్చింది" అన్నాడు.

"నా దరిద్రం పోగొట్టింది. అన్నమాట నిలబెట్టుకుంది" అన్నాడు. మరుసటి రోజు నగను తీసుకుని శరభాచారి అనే కంసాలి వద్దకు వెళ్లి నగను అమ్మ జూపాడు.

"ఇది ఖరీదైన నగ. నీకెక్కడిది?" అడిగాడు అనుమానంగా.

"నల్లనక్క ఇచ్చింది. దీన్ని అమ్మి వచ్చిన డబ్బుతో భూమి కొనుక్కుని వ్యవసాయం చేయాలె" అన్నాడు ఉత్సాహంగా సమ్మయ్య.

నగను పరీక్షగా చూశాడు. అది తను తయారుచేసిందే పార్వతమ్మ కోసం. కాసుల పేరు వేసుకుని పెళ్లికి వెళ్లిన పార్వతమ్మ నాలుగు రోజుల్నించి కనిపించడంలేదు. బహుశా వీడే ఆమెను చంపి, నగ కాజేసి ఉంటాడు" అనుకున్నాడు. అతనికి అనుమానం రాకుండా మాటల్లో పెట్టి రాజ భటులకు ఉప్పందించాడు. పరుగున వచ్చిన భటులు సమ్మయ్యను నగతో సహా తీసుకెళ్లి రాజు ముందు నిలబెట్టారు.

తను వేటకు వెళ్లడం, నల్ల నక్క వలలో పడడం, అది వేడుకోవడం, తను వదిలేయగా, సరవయ్య అనే వ్యాపారితో కాసుల పేరు పంపడం మొదలైన విషయాలన్నీ పూస గుచ్చినట్లుగా రాజుకు వివరించాడు.

సరవయ్యను పిలిపించాడు రాజు. "అయ్యయ్యో ప్రమాణ పూర్తిగా ఇతనెవరో తెలీదు. ఎప్పడూ చూడలేదు కూడా. నక్క పలకడం, అది మాట్లాడటమేంటండీ వింత కాకుంటే? అన్నాడతను తన వద్దనున్న బంగారు బిళ్లలు కూడా బైటపడతాయనే భయంతో.

తర్వాత పార్వతమ్మ కొడుకు శంకరయ్యను పిలిపించారు.

"నాలుగు రోజుల క్రితం మా అమ్మ ఈ కాసుల పేరు వేసుకునే పొరుగూళ్లో పెళ్లికి వెళ్లింది. 25 బిళ్లలున్న కాసులపేరు. పదిహేనే వున్నాయంటే పది తీసి అమ్మి వుంటాడు. అడవిలో వీడే చంపేసి నగను దోచుకున్నాడు. వీడికి మరణశిక్ష విధించి, నా నగ నా కివ్వండి" అన్నాడు దుఃఖం నటిస్తూ శంకరయ్య.

"నక్క నీకు నగ ఇచ్చిందంటే నేనే కాదు, ప్రజలెవ్వరూ నమ్మడంలేదు. నువ్వు నేరం చేయలేదని, ఈ నగ నల్లనక్కే ఇచ్చిందని సాక్ష్యం తీసుకురా. లేదంటే మరణ దండన తప్పదు" అన్నాడు రాజ వర్ధనుడు.

"మహారాజా, జంతువుల్ని వేటాడి పొట్ట పోసుకుంటానే గాని, దొంగతనం చేయడం మా ఇంటావంటా లేదు. కాసుల పేరు తెచ్చిన వ్యాపారి ఎందుకో అబద్ధమాడుతున్నాడు. ఇక నక్క తప్ప నన్ను రక్షించేవారెవరూలేరు. నన్ను అడవికి తీసుకెళ్లండి. నక్క వచ్చి తప్పక సాక్ష్యమిస్తుంది. ఒకవేళ రాకుంటే నన్నక్కడే చంపేయండి" అన్నాడు నిష్కర్షగా.

ఇంత ధైర్యంగా, సూటిగా చెబుతున్నాడే నక్క మాట్లాడుతుందని. ఈ వింతకూడా చూద్దాం" అని రాజు శంకరయ్య, సరవయ్య, సమ్మయ్య, కంసాలి శరభాచారిని వెంటబెట్టుకుని మందీ మార్బలంతో అడవికి వెళ్లాడు. తాను ఎక్కడైతే వలపెట్టి, నల్లనక్కను పట్టాడో, అక్కడే నిలబడి "ఓ నల్లనక్కా! నువ్వు నాకు నగ పంపావంటే వీళ్లు నమ్మడం లేదు. పైగా పార్వతిని నేనే హత్య చేశానంటున్నారు. నువ్వొచ్చి, సాక్ష్యం చెప్పాలి. లేకుంటే నన్నిక్కడే చంపేస్తారు" అని గట్టిగా నాలుగు దిక్కులు తిరిగి, అరచి చెప్పాడు. కొద్ది సేపట్లోనే అలజడి చెలరేగింది. పెద్ద నక్కల గుంపు వాళ్ల ముందుకు వచ్చింది. అవి నక్కల్లా లేవు.తోడేళ్లగా బలిసి వున్నాయి వాటిని చూడగానే గిరిజనుడికి ధైర్యం వచ్చింది.

నల్లనక్క నేరుగా రాజు ముందుకు వెళ్లి "మహారాజా! మీ ముందే నిజం తెలియజేస్తా. దయచేసి, నాకు అవకాశం ఇవ్వండి" అంది. రాజు ఒప్పుకున్నట్లు తల వూపాడు.

వెంటనే నక్క అమాంతం ఎగిరి, వ్యాపారి గొంతు పట్టుకుని "నిజం చెప్పక పోయావో కొరికి చంపుతా" అంది

సరవయ్య కంగారు పడిపోయి "ఈ నక్క నాకు పాతిక బిళ్లలున్న కాసులపేరు ఇచ్చిన మాట నిజమే మహారాజా. సమ్మయ్యకిచ్చే లోగానే అందులోని పది బంగారు బిళ్లల్ని తీసి దాచాను. ఆ దొంగతనం బైట పడుతుందనే భయంతో సమ్మయ్య కివ్వలేదని నల్లనక్క తెలవదని అబద్ధమాడాను" అన్నాడు. నక్క అతడి గొంతు వదిలేసింది. రాజ భటులు సరవయ్యను బందీగా పట్టుకున్నారు.

"నాలుగు రోజుల క్రితం ఈ అడవిలో ఏం చేశావో చెప్పు లేదంటే నిన్నిక్కడే మా మందతో కలిసి చీల్చి పోగులు పెడతా" అంది నల్ల నక్క శంకరయ్య గొంతు పట్టుకుని.

తప్పు నాదే మన్నించండి రాజా. నేను ఒకమ్మాయిని ఇష్టపడ్డాను. ఆమె మా అమ్మ పార్వతమ్మ మెడలో వున్న 25బిళ్లల కాసులపేరు తెమ్మంది. అమ్మనడిగితే ఇవ్వనంది. నేనెక్కడ దాన్ని అమ్మేసి బలాదూరు తిరుగుతానోనని ఆమె భయం. అందుకే ఆమెను పెళ్లికి బయలుదేర దీసి అడవిలోకి రాగానే నేనే గొంతు పిసికి చంపా. మెడలో నుండి నగ తీస్తుండగా పెద్దపులి గాండ్రింపు వినిపించింది. ప్రాణ భయంతో చెట్టెక్కాను. నా కళ్లముందే పులి నా తల్లి శవాన్ని లాక్కుని అడవిలోకి వెళ్లింది. నేను రహస్యంగా ఇంటికి వచ్చి, మా అమ్మ కనిపించడం లేదని న్యాయాధికారికి ఫిర్యాదు చేశా. నేను చంపలేదని జనాన్ని నమ్మించా" అన్నాడు గడగడా వణుకుతూ.

"అందరూ నన్ను మన్నించండి. నక్కనగ ఇచ్చిందంటే నమ్మలేకపోయాను. ఇంత రగడ నా వల్లనే జరిగింది అన్నాడు నక్కకూ రాజుకు మార్చి మార్చి దండం పెడుతూ కంసాలి.

"నీ తప్పేం లేదు. రాజ శాసనం ప్రకారం దొంగ వస్తువని తెలియగానే కబురందించావు. నువ్వు పక్కనుండు" అన్నాడు రాజు.

తను ఆ రోజుకు పస్తుండైనా వేడుకున్న నక్కను కరుణతో వదిలేశాడు గిరిజనుడు. తానే మాత్రం అబద్ధమాడకుండా, నిజాయితీగా ప్రవర్తించాడు. ఈతనికిప్పడే పది ఎకరాల మాగాణి ఇస్తున్నాను. వేట మానేసి వ్యవసాయం చేసుకోవలసినదిగా ఆజ్ఞాపిస్తున్నాను. ఇంక వీళ్లున్నారు. నాగరికులమనిచెప్పకునే ఈ మనుషులు తీరని ద్రోహానికి తలపడ్డారు. వీడు కన్నతల్లినే కడతేర్చాడు. పైగా ఆమె కనిపించడం లేదని ఫిర్యాదూ చేశాడు. జనాన్ని మమ్మల్ని పక్కదోవ పట్టించాడు. ఈ వ్యాపారి బంగారం దొంగిలించి, పైగా అబద్ధమాడి, ఆ నేరాన్ని వేటగాడిపై మోపాడు. వీళ్లిద్దరూ నా రాజ్యంలో ఉండ కూడనివాళ్లు. వీళ్లను అడవిలోనే నక్కల మందకు వదిలేస్తున్నాను" అని తన మందీ మార్బలంతో వెనుదిరిగాడు.

నక్కల గుంపు శంకరయ్య, సరవయ్యల వైపు కదిలింది.

-పుప్పాల కృష్ణమూర్తి





త్రిడి చిత్రాల మాయ

మనకు తెలిసి ఇంద్రజాలకుడు మాత్రమే తన విద్యతో మనల్ని భ్రమలో ముంచెత్తుతాడు. కానీ ఓ కళాకారుడు కూడా తన కళతో మాయ చేయగలడని ఈ త్రిడి చిత్రాల ద్వారా తెలుస్తోంది.

వీటిని చూస్తుంటే మీకేమనిపిస్తోంది? చూడచక్కని భవంతులు, వింతవింత నిర్మాణాలు... ఎంతసేపైనా అలా చూడాలనిపిస్తోంది కదా. ఒకదాన్ని మించి మరోటి ఉంది మరి. బయటే ఇంత అందంగా ఉన్నాయి. లోపల ఇంకెంత అందంగా ఉంటాయోనని ఒకసారి ఆ భవనం లోపలికి వెళ్దామనో, ఆ అగాధంలోకి దిగుదామనో మీరు అడుగు ముందుకేయబోతే మహా భారతంలో దుర్యోధనుడికి ఎదురైన మయసభ సీనే మీకూ ఎదురవుతుంది. ఎందుకంటే అవి నిజాలు కావు. బహిరంగ ప్రదేశాల్లో వేసిన త్రిడి చిత్రాలు. మనల్ని భ్రమల్లో ముంచెత్తి జీవ కళ ఉట్టిపడేలా త్రిడి చిత్రాలను వేసిన ఈ కళాకారుడికి అభినందనలు చెప్పాల్సిందే! అతని సృజనాత్మకతకు, నేర్పుకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే!!